WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 17, 2025 | సంపుటి - 21 | సంచిక 121 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

కొత్తగూడెం ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు

## 23న కేంద్ర బృందం రాక


- గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలన
- పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):**

కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం కేంద్రబృందం ఈనెల 23వ తేదీన వస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఈ విషయమై ఫోన్ మాట్లాడి కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ▸▸తరువాయి 2లో



కేంద్ర మంత్రితో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



అనుమతికి మించి సాయిల్ తీసినట్లు నిర్ధారణ రిపోర్టు

# వనరుల దోపిడీ

# చర్యలు మొక్కుబడి ?



- పెద్దపల్లిలో సహజ సంపదకు రక్షణ కరువు
- గోరంత అనుమతి, కొండంత విధ్వంసం
- చెరువును చెరబట్టి,కోట్ల సాయల్ కొల్లగొట్టి
- కోట్లు దండుకున్నరు,రూ 21లక్షలు తేలిస్రు
- మైనింగ్ శాఖకు చేరని రికవరీ రిపోర్టు
- అక్రమార్కులకు ఇరిగేషన్ అధికారుల సపోర్టు ?



రాయల్టీ దొంగలు

ఆధికారులే ఆధ్యులు?

- బిట్టుపల్లిలో మట్టి బాగోతం
- చెరువునుచెరబట్టి సాయల్ కొల్లగొట్టిండ్రు
- గోరంత అనుమతి,కొండంత గోతి
- లెక్కతేలినా కిక్కుమనని బాధ్యులు
- రికవరీకి జంకుతున్న అధికారులు

మళ్లిన్ని వివరాలు.. నినాదం తర్వాతి సంచికలో.

నినాదం

NINDAM TELANGANA Page 1 14 Jan 2025

https://epaper.ninadam.co.in/clip/265090

(బిట్టుపల్లి మట్టి కథ పార్టు 02)

**మంథని,జనవరి 16(నినాదం):**

పెద్దపల్లి జిల్లాలో సహజవనరులకు రక్షణకరువైంది.తూ తూ మంత్రపు అనుమతుల మాటున కోట్ల విలువైన బ్లాక్ సాయల్ కొల్లగొడుతున్నారు.ఇలాంటి వారికి శిక్షణ సైతం సంబంధిత అధికారులే ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆరునెలల క్రితం జిల్లాలోని మంథని నియోజకవర్గం బిట్టుపల్లి చెరువు మట్టిబాగోతం దీనికి తార్కానంగా నిలిచింది.చూపించే అనుమతికి మించి ఇష్టానుసారం నల్ల బంకమట్టిని అక్రమంగా తరలించారు. ఇవ్వకూడని అనుమతి ఇవ్వటమేకాకుండా, జరిగిన దోపిడీ అధికారికంగా తేలినా చర్యలకు మల్లగుల్లాలు పడుతుండటం సంబంధిత అధికారుల్ని అపకీర్తిపాలు చేస్తోంది.నినాదం ఇటీవల జరిపిన పరిశోధనలో ఈ బిట్టుపల్లి మట్టి కుంభకోణానికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగుచూసాయి.

### పిట్ రిపోర్టులో తేలినా.. మళ్లీ పర్మిషన్

సదరు కాంట్రాక్టర్ అప్పటికే పరిమితికి మించి సాయల్ తరలించినట్లు సర్వే చేసిన ఓ కొలతల అధికారి ఇఇ కి పిట్ రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది.అయినా డబ్బులు దండుకుని అదే కాంట్రాక్టర్ కు సదరు ఇఇ మళ్లీ రీ పర్మిషన్ ఇచ్చాడనే ఆరోపణలున్నాయి.కాగా ప్రభుత్వానికి చెందాల్సిన రాయల్టీని ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జేబులో వేసుకున్న తీరుపై పలువురు మండిపడుతున్నారు.

2లో..

### ఆర్టీఐతో భాగోతం బట్టబయలు

ఇక్కడ జరిగిన భాగోతంపై గోదావరిఖనికి చెందిన ఓ సోషల్ వర్కర్ ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా అసలు కథ బయటపడింది.దీంతో చేసేదేమీ లేక అనివార్యంగా విచారణ ప్రారంభించిన ఇరిగేషన్ అధికారులు మట్టితీసిన సదరు స్థలాన్ని మేజర్ మెంట్ తీసారు. అక్రమం జరిగినట్లు గుర్తించి అందుకు గానూ రూ 21,58,115 లక్షల ఫెనాల్టీ విధించారు. అమౌంట్ రికవరీ నిమిత్తం ఆ నిర్ధారణ కాపీని మైనింగ్ అధికారులకు పంపాల్సి ఉండగా ఇప్పటికీ అది జరగలేదు. సదరు ఇరిగేషన్ శాఖ అధికారులపై పలు అనుమానాలతో కూడిన ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



డాకింగ్ ప్రక్రియ

## విజయవంతం

- ప్రకటించిన ఇస్రో
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ
- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రుని పైకి మనుషులను పంపాలని యోచన

**హైదరాబాద్, నినాదం:**

ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది.

2




హిండెన్‌బర్గ్ రీసెర్చ్

## మూసివేత

- ఎలాంటి బెదిరింపులు లేవు
- హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే
- గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా
- సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్

2

## బతికున్నోళ్లను చంపేస్తున్నారు



వివరాలు 3లో

- పేరు రావాలంటే పే చేయాల్సిందే
- పైసలిస్తే బుక్కులిప్పిస్తాం
- మండలంలో వసూల్ రాజాలు
- కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు
- గిరిజన చట్టాలకు తూట్లు
- అక్రమ పట్టాలను రద్దు చేయాలంటున్న గిరిజన నాయకులు

- మంగపేట, నినాదం:

7గంటలు పాటు

## ప్రశ్నలు..

- నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి
- ముగిసిన కెటిఆర్ ఈడీ విచారణ

**హైదరాబాద్,జనవరి16(నినాదం):**

ఫార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు.



## ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

తప్పు చేయలేదు..చేయబోను కూడా

లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

మరోమారు విచారణకు పిలిస్తే వస్తా

ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్

2

ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే..

తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం


- నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం

**హైదరాబాద్,జనవరి16(నినాదం):**

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి




వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఒకే రోజు.. ఒకే షిఫ్టు..

- నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం
- పెన్‌పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన



2

ఢిల్లీ పర్యటనలో

## బిజీగా సీఎం రేవంత్

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన

**న్యూఢిల్లీ, జనవరి16(నినాదం):**

ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ప్రతిపాదనలను క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు.

ఎమ్మెల్యేలపై

## అనర్హత పిటిషన్

సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్

రెండు పిటిషన్లు దాఖలు

2

**న్యూఢిల్లీ,జనవరి16(నినాదం):**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది.



## రూ. 3985 కోట్లతో..

ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణం

- ఆమోదించిన కేంద్రకేబినేట్
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

2

**న్యూఢిల్లీ,జనవరి16(నినాదం):**

పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలిచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.





# వనరుల దోపిడీ.. చర్యలు మొక్కుబడి?

**అనుమతెంత? అక్రమమెంత?**

సరిగ్గా ఆరునెలల క్రితం సదరు చెరువులో దఫాల వారీగా 23,332 వేల క్యూబిక్ మీటర్ల క్యాంటిటీకి గాను జిల్లాలోని గుంజపడుగుకు చెందిన ఓ కాంట్రాక్టర్ రాయల్టీ చెల్లించాడు.కానీ అనుమతిని అతిక్రమించి 60,914 వేల క్యుబిక్ మీటర్ల మట్టిని తరలించుకున్నాడు.అదనంగా 37,582 వేల క్యుబిక్ మీటర్ల మట్టి అక్రమానికి పాల్పడ్డాడు.

**(ఇరిగేషన్ నుండి రిపోర్టు వస్తే రికవరీ చేస్తాం)**

**శ్రీనివాస్, ఎడి మైనింగ్,పెద్దపల్లి**

ఈ విషయమై ఏడి మైనింగ్ పెద్దపల్లిని వివరణ కోరగా బిట్టుపల్లి చెరువులో చేపట్టిన మైనింగ్ లో అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికీ వచ్చిందన్నారు.సంబంధిత ఇరిగేషన్ అధికారులు సర్వేచేసి తరలించిన సాయల్ ఎంతా అనేదానిపై మాకు రిపోర్టు అందజేస్తే డిడి ద్వారా సర్టిఫికెట్ తీసుకుని, ఖచ్చితంగా అదనంగా తీసిన సాయల్ కు సదరు కాంట్రాక్టర్ నుండి రాయల్టీ రికవరీ చేస్తామని తెలిపారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్

దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్దిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.



# 3985 కోట్లతో.. ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణం

ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడిరచారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడిరచారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలు రాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# రైతుజాతాకు సిద్ధమవుతున్న రైతులు

**21 నుంచి పునఃప్రారంభిస్తున్న సంఘాల నేతలు ప్రకటన**

చండీగఢ్ : ఈ నెల 21 నుండి రైతు జాతాను పున:ప్రారంభించనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి. పంజాబ్ హర్యానాల మధ్య శంభుసరిహద్దు నుండి 101 మంది రైతుల బృందం ఢల్లీమార్చ్ చేపట్టనుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నేత సర్వాన్‌సింగ్ పంధేర్ గురువారం ప్రకటించారు. 21 నుండి 101 మంది రైతులతో జాతాను పున:ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కెఎంఎంలు నిర్ణయించినట్లు తెలిపారు. గత 11 నెలలుగా శంభు, ఖన్నౌరిల్లో దీక్ష చేపడుతున్నప్పటికీ .. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించడం లేదని సర్వాన్‌సింగ్ మండిపడ్డారు. రైతులతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా లేదని, ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలన్నది రెండు సంఘాల నిర్ణయమని అన్నారు.

## ఎసిబి అడిగిన ప్రశ్నలనే
# తిప్పి తిప్పి అడిగారు

తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

### 7గంటలు పాటు ప్రశ్నలు..

ఫార్ములా–ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉదయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి



గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

# విదేశీ పర్యటనకు సీఎం రేవంత్

**19వ తేదీ వరకు పర్యటన**

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢల్లీనుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢల్లీ నుంచి బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడిరచారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది.




# కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం

**టిఫిన్ సెంటర్‌లో మంటలు**

హైదరాబాద్ :

హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ కాలనీలోభారీ అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున కేపీహెచ్‌బీలోని అర్జున్ థియేటర్ సమీపంలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో హోటల్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. హోటల్ వెలుపల ఆపి ఉంచిన రెండు మోటారు సైకిళ్లు కూడా దగ్ధమైంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే హోటల్ మొత్తం దగ్ధమైపోయింది.



# కొత్తగూడెం ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తుమ్మల తెలిపారు. ఈ బృందం పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని, అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

**23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఆరుగురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ మహ్మద్ సకీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా, సిఎన్ఎస్ ఆర్. దివాకర్, ఇంజనీర్ మనీష్ జోన్వాల్, ఎఫ్‌పిడి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ అండ్ ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్‌ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని సూచించారు.

**విమానాశ్రయంతో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

**కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు**

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాలశాఖ మంత్రి తాను అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

**న్యూఢిల్లీ:** గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# ఒకే రోజు.. ఒకే షిఫ్టు..

**న్యూఢిల్లీ, నినాదం:** దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడిరచింది. కేంద్ర విద్య, ఆరోగ్య శాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడిరచారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ – అః)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకో

# అందరి చూపు రేషన్ కార్డుల వైపు

## విధివిధానాలు ఖరారు చేయడంతో లబ్ధిదారుల్లో సంతోషం - సన్న బియ్యంతో అక్రమాలకు చెక్

**మంచిర్యాల ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఈనెల 26 నుంచి అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కుటుంబ సభ్యుల పేర్లు కార్డులో నమోదు చేయడం త్వరలో సన్నబియ్యం సరఫరా చేయనున్నడంతో అందరి చూపు రేషన్ కార్డుల వైపు పడింది. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో చాల మంది ఎదురు చూస్తున్నారు. 10 ఏళ్ల క్రితం పుట్టిన పిల్లల పేర్లు ఇప్పటి వరకు కార్డులో నమోదు కాలేదు. దీంతో తల్లిదండ్రులు ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాలు చుట్టు తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. పిల్లలు పేర్లు లేకపోవడంతో తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రేషన్ కార్డులో పేరు లేకపోవ డంతో ప్రభుత్వ పథకాలు చాలా కుటుంబాలకు అందడం లేదు. అన్ని అర్హతలు ఉన్న ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా తేల్చారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కార్డుల జారీకి మార్గదర్శకాలను జారీ చేయడంతో లబ్ది దారుల్లో ఆనందం నెలకొంది. జిల్లాలో దుకాణాలు - 423 రేషన్ కార్డులు- 2,19,190 లబ్ధిదారులు -6,39,546

**సన్న బియ్యంతో అక్రమాలకు చెక్..** జిల్లాలో రేషన్ బియ్యం దందా విచ్చలవిడిగా సాగుతోంది. లబ్ధిదారుల వద్ద కిలోల చొప్పున సేకరించి క్వింటాళ్ళుగా విక్రయిస్తున్నారు. కొందరు వినియోగ దారులు బియ్యాన్ని డీలర్లకే విక్రయిస్తున్నారు. దీంతో రేషన్ బియ్యం దందా జిల్లాలు, రాష్ట్రాలు దాటి నడుస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చెస్తూ అక్రమాలకు చెక్ పెట్టనుంది. ఇలా చేయడంతో లబ్దిదారులు బియ్యాన్ని విక్రయించుకోకుండా నిద్వినియోగం చేసుకుంటారు.



**ఆహార భద్రత కార్డు మార్గదర్శకాలు...**
కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్ పరిశీలనకు పంపబడతాయి. జిల్లా స్థాయిలో కలెక్టర్ (రెవెన్యూ), డిసిఎస్ఓ పర్యవేక్షకులుగా ఉంటారు. మండల స్థాయిలో ఎంపీడీవో, యుఎల్ బిలో మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహిస్తారు. జాబితాను గ్రామసభ లేదా వార్డు సభల ప్రదర్శించి తర్వాత ఆమోదిస్తారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను మండల, మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్ లాగిన్‌కు పంపించడం జరుగుతుంది. ఈ జాబితాను వారు పరిశీలించి పౌరసరఫరా శాఖ కమిషనర్ లాగిన్‌కు పంపాలి. ఫైనల్ లిస్టు ప్రకారం ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు.

Chola
Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)** లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) (మరణించినందున) రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు), న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com and www.auctionfocus.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1 | రుణ ఖాతా నెం.(లు): HL05ODA000037193 1. శ్రీ/శ్రీమతి రాజశేఖర్ ఏలక 2. శ్రీ/శ్రీమతి యేల్క యల్లమ్మ ఇరువురి నివాసం: ఇం.నెం. 1-1-45/1/బి/2, తాళ్లగడ్డ, సూర్యాపేట, ఎస్.వి. కాలేజ్ వెనుక వైపు సమీపాన, సూర్యాపేట-508 213 మరియు సర్వే నం. 781, ప్లాట్ నెం. 127, సౌత్ పార్ట్, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 1, సూర్యాపేట రెవెన్యూ, సూర్యాపేట మున్సిపల్ పరిధి, నల్గొండ జిల్లా. ఎస్.వి. కాలేజ్ వెనుక వైపు సమీపాన, సూర్యాపేట-508 213 | తేది: 15.01.2025 నాటికి రూ. 20,59,799/- (రూపాయలు ఇరవై లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల తొంభై తొమ్మిది మాత్రమే) | సూర్యాపేట మండలం మరియు జిల్లా, సూర్యాపేట మున్సిపల్ పరిధిలో ఉన్న సర్వే నెం.781లోని బ్లాక్ నెం.1, ప్లాట్ నెం.127లోని 101.05 చ.గ.ల విస్తీర్ణము గల నివాస ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: 25 అడుగుల రోడ్డు, పడమర: ఎస్.వి.డిగ్రీ కాలేజ్, ఉత్తరం: ప్లాట్ నెం.127లోని భాగము, దక్షిణం: ప్లాట్ నెం.128. | [illegible] | రూ. 23,42,300/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల మూడు వందలు మాత్రమే) / రూ. 2,34,230/- (రూపాయలు రెండు లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల ముప్పై మాత్రమే) | 21.02.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నెం.(లు): HL10JAG000041785 1. శ్రీ/శ్రీమతి శ్రీనివాస్ గంగాధర 2. శ్రీ/శ్రీమతి లతా గంగాధర ఇరువురి నివాసం: ఇం.నం. 3-59, ముత్యంపేట గ్రామం, మల్యాల్ మండలం, జగిత్యాల జిల్లా, బస్ స్టాండ్ దగ్గర, మల్యాల్-505452 మరియు సర్వే నం. 440బి/1/1/1/1/1/2, ముత్యంపేట గ్రామం, మల్యాల్ మండలం, జగిత్యాల జిల్లా, బస్ స్టాండ్ దగ్గర, మల్యాల్ -505452. | తేది: 15.01.2025 నాటికి రూ. 21,49,607/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల ఏడు మాత్రమే) | రెవెన్యూ జిల్లా జగిత్యాల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా మల్యాల్ అధికార పరిధి క్రింద మల్యాల్ యొక్క రెవెన్యూ మండలం, ముత్యంపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్యంపేట్ శివారు వద్ద ఉన్న 363.00 చ.గ.లు లేదా 303.51 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నం. 440బి/1/1/1/1/1/2 గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మెయిన్ రోడ్, పడమర: గంగాధర పోచయ్య భూమి, ఉత్తరం: సుంకే మల్లేశం భూమి, దక్షిణం: రోడ్డు. | [illegible] | రూ. 46,58,500/- (రూపాయలు నలభై ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందలు మాత్రమే) / రూ. 4,65,850/- (రూపాయలు నాలుగు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల యాభై మాత్రమే) | |

●తనిఖీ తేది మరియు సమయం: 19.02.2025న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00గం॥ల వరకు ●కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
●బిడ్/ ధరావత్తు/ పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 20.02.2025న సా. 05.00 గం॥ల వరకు
* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు (క్ర.సం. 1 కొరకు) శ్రీ షేక్ అల్తాఫ్, మొబైల్ నెం. 9966867687, ఇ-మెయిల్ ఐడి: shaikau@chola.murugappa.com/ (క్ర.సం. 2 కొరకు) శ్రీ మారం శ్రీనివాస్, మొబైల్ నం. 9618237560, ఇ-మెయిల్ ఐడి: maramsrinivas@chola.murugappa.com / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవీ, మొబైల్ నం. 7305990872 వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.
సం/-
తేది: 16.01.2025 అధీకృత అధికారి
ప్రదేశం: సూర్యాపేట/కరీంనగర్, తెలంగాణ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# దాడులు చేపిస్తున్న వారికి ఎమ్మెల్యే అండ

## మంచిర్యాల డీసీపీకి వినతి పత్రం అందజేత



**మంచిర్యాల ప్రతినిధి, (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్ట ణంలో బీజేపీ నాయకుడు మెట్టుపల్లి జయరామ రావుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పేర్కొన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయం నుండి డీసీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి డీసీపీ భాస్కర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ర్యాల జిల్లాలో గత సంవత్సరం నుండి ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తు న్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. బుధవారం బీజేపీ నాయకుడు జయరామ రావు పై అమానుషంగా ముగ్గురు యువ కులు కాంగ్రెస్ పార్టీ నాయకుల అండతో దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి ఎమ్మె ల్యే పేరు చెప్పుకుంటూ పలువురిని వెంటపెట్టుకుని వ్యాపారస్తులను, ప్రతి పక్ష పార్టీ నాయకులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడు తున్న ఎమ్మె ల్యే మాత్రం స్పందించకుండా దాడులు చేపిస్తున్న వారికి అండగా నిలు స్తున్నారని ఆరోపించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కోవా లని లేని పక్షంలో డీజీపీ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, పెద్దపల్లి పురు షోత్తం, నగునూరి వెంకటేశ్వర గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, తుల ఆంజ నేయులు, అమీరిశెట్టి రాజు, సత్రం రమేష్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, వీరమల్లు హరి గోపాల్, గడ్డం స్వామి రెడ్డి, గోపతి. రాజన్న, వంగ పల్లి వెంకటేశ్వర్ రావు, కర్రె లచ్చన్న, మోటపలుకుల గురువయ్య, గాదె శ్రీని వాస్, జోగుల శ్రీదేవి, మోతే సుజాత, బియ్యాల సతీష్‌రావు, పల్లి రాకేష్, ముదాం మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

## డివి శ్రీనివాసరావు ఐపీఎస్, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 16(నినాదం న్యూస్):** పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలో పదోన్నతి పొందిన ముగ్గురు ఎస్సైలను ఆయన అభినందించారు. జాడి శ్యామ్ రావు, బి. యాదగిరి, జి.లక్ష్మణ్ లకు ఎస్పీ స్టార్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని సూచించారు. ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే వారికి పోలీస్ శాఖలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ముంబై సురక్షితం కాదనడం సరికాదు

## సైఫ్ ఘటనలో విమర్శలపై సిఎం ఫడ్నవీస్



ముంబై : బాలీవుడ్ నటుడు.. సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన క్రమంలో వస్తున్న విమర్శ లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందిం చారు. ముంబై సేఫ్ కాదంటూ చేస్తున్న విమర్శలను తోసిపుచ్చారు. ఇలాంటి వ్యాఖ్యలతో గంద రోగళాన్ని సృష్టించవద్దని సిఎం అన్నారు. సైఫ్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురు వారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. గాయలతో ఉన్న సైఫ్‌కి వైద్యులు సర్జరీ చేయగా.. విజయ వంతగా పూర్తయినట్లు తెలిసింది. దీంతో సైఫ్ ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది. అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం ముంబై సురక్షితం కాదనే ట్రెండ్ మొదలైంది. ఇప్పటికే ముంబైలో మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని కాల్చి చంపిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అనంతరం కండల వీరుడు సల్మాన్ ఖాన్ చంపేస్తామంటూ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా సైఫ్ అలీఖాన్‌పై కూడా దాడి జరగడంతో సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి అని అటు సినీ ప్రముఖులతో పాటు కొందరు ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తాజాగా స్పందించారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమే కానీ ఈ విషయం వలన ముంబైని సురక్షితం కాదని అనడం తప్పు. దేశంలోని అన్ని మెగాసిటీల్లో కెల్లా ముంబయి సురక్షితమైనది. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనేది వాస్తవమే. వీటిని నిరోధించడానికి అలాగే భద్రతా చర్యలను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ముంబై పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా దాడి చేసిన వ్యక్తిని గుర్తించారు, దర్యాప్తు కొనసాగుతోంది! అంటూ ఫడణవీస్ చెప్పుకోచ్చారు.

# సంక్షేమ పథకాలకు సభలే కీలకం

**• ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు • రైతు భరోసాకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు**
**• ఇందిరమ్మ ఆత్మీయభరోసా కు భూమిలేని ఉపాధికూలీలు • ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు 9 లక్షలా 2వేలా 899 దరఖాస్తులు**

**కోదాడ,జనవరి 16 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారనున్నాయి. 2024 సంవత్సరంలో కాంగ్రెస్ ఎన్నికల్లో వచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికం గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు...


**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు...** ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, చిట్యాల, దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీ సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ నేరేడుచర్ల తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. భువనగిరి యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి చౌటుప్పల్, పోచంపల్లి మోత్కూర్, ఆలేరు, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి.

**1751 గ్రామపంచాయతీలలో...** ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 1751 గ్రామపంచాయతీలోఇందులో నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 855, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 475 గ్రామపంచాయతీలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించనున్నారు. రైతు భరోసాకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా ఈనెల 26 నుంచి ఎకరానికి 6000 చొప్పున రెండు విడతలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో. 23 లక్షలా 73 వేలా 674 ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ 33. ల 421878 మంది రైతులు, 882192 సాగు విస్తీర్ణం, సూర్యాపేట 23 మండలాలు, 330326 మంది రైతులు, 7,26482 సాగు విస్తీర్ణం, భువనగిరి యాదాద్రి 17 మండలాల్లో 157206 మంది రైతులు, 665000 విస్తీర్ణం సాగవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...** భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి రూ.12,000 రెండు విడతలుగా ఇచ్చే విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సిద్ధం చేస్తున్నారు. ఉపాధిహామీ చట్టంలో 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ చట్టంలో జాబ్కార్డు కలిగి ఉండి 20 రోజులు పని చేసిన భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేసేందుకు అర్హులను గుర్తించే విధంగా గ్రామ సభలో లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు.

**నూతన రేషన్ కార్డులు, జారీ కోసం లబ్దిదారుల ఎంపిక..** గత పదేండ్ల కాలంలో రేషన్ కార్డులు, బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయకుండా జాప్యం చేసిన తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడిన సంవత్సరకాలంలో ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభ ద్వారా అర్హులను గుర్తించే విధంగా అధికారులు సిద్ధమవుతున్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక...** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థికసహాయం అందించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి కసరత్తు మొదలు పెట్టింది. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు పెట్టుకున్న క్షేత్రస్థాయిలో ఇప్పటికే సర్వే నిర్వహించారు. ఈ పరిశీలనలో మొదటగా భూమి ఉండి నిరుపేదలుగా ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చేందుకు గ్రామసభ ద్వారా ఎంపిక చేయడానికి అధికారులు సంసిద్ధులవుతున్నారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలచొప్పున ఆర్థికసహాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కు 9 లక్షల 2వేల 899 దరఖాస్తులు ఇన్ఫెక్షన్ మొబైల్ యాప్ ద్వారా లబ్దిదారుల గుర్తింపు కొనసాగించారు



**నల్గొండ జిల్లాలో మొత్తం 4,31,831..** నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షలా 60 వేలా205 మంది దరఖాస్తు చేశారు. పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు.

**సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,09,068...**
ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం, సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2.50.684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58.378 జిల్లాలో మొత్తం 3.09.068 లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

**భువనగిరి జిల్లాలో లక్షా 62 వేల దరఖాస్తులు..**
భువనగిరి యాదాద్రి జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఆరు మున్సిపాలిటీలలో, 17 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షా 62,000 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# బతికున్నోళ్లను చంపేస్తున్నారు

- పేరు రావాలంటే పే చేయాల్సిందే
- పైసలిస్తే బుక్కులిప్పిస్తాం
- మండలంలో వసూల్ రాజాలు
- కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు
- గిరిజన చట్టాలకు తూట్లు
- నిభంధనలకు నీళ్ళు
- అక్రమ పట్టాలను రద్దు చేయాలంటున్న గిరిజన నాయకులు





**మంగపేట, జనవరి 16 (నినాదం న్యూస్):**
మేం రెవెన్యూ ఆఫీసర్లం. ఎవరి భూమి రికార్డులు మార్చాలన్నా, మాయం చేయాలన్నా మా చేతిలో పనే. మేం తలచుకుంటే బతికున్నోల్లు చచ్చిపోయినట్లు డెత్ సర్టిఫికెట్లు సృష్టించి భూ రికార్డులు తారుమారు చేస్తాం. చట్టాలలో లొసుగులు మాకు చుట్టాలు. గిరిజన చట్టాలు, 1 /70 యాక్ట్, ఏజెన్సీ చట్టాలు, పెసా చట్టాలు , షెడ్యూల్ ప్రాంత (ఐదవ షెడ్యూల్) నిభందనలు జాన్తా నై. మేం ఏం చేయదల్చుకుంటే అదే చేస్తాం. మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు. ఇదీ ములుగు జిల్లా మంగపేట మండలంలో గత కొద్ది కాలంగా కొంత మంది రెవెన్యూ అధికారులు తీరు.

**బతికున్నోళ్లను చంపేస్తున్నారు...**
నిభందనలకు విరుద్దంగా భూ రికార్డులు మార్పిడి చేస్తున్న కొంతమంది అధికారులు ఎంతకైనా తెగిస్తున్నారని మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏజెన్సీలో గిరిజనేతరుల భూములు, అసైన్డ్ భూములు పట్టా మార్పిడి విషయంలో మండలంలోని కొంతమంది రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని తెలుస్తుంది. మండలంలోని కొంతమంది రెవెన్యూ అధికారులు తెప్పించిన డెత్ సర్టిఫికెట్లు చూస్తే చిత్రగుప్తుడు కూడా అవాక్కవలసినదే. మండలంలోని రాజుపేట, తిమ్మంపేట రెవెన్యూ గ్రామాలతో పాటు మండలంలోని మరికొన్ని గ్రామాలలో సుమారు 13 మంది రైతులకు సంబంధించి భూ రికార్డుల మార్పిడి విషయంలో భూ యజమాని జీవించి ఉన్నా సదరు యజమాని మరణించినట్లు దొంగ డెత్ సరిఫికెట్లు సృష్టించి భూ రికార్డులను తారుమారు చేసినట్లు మంగపేట మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ విషయం పై ఒకరిద్దరు సమాచార హక్కు చట్టం నిభంధనల ప్రకారం సమాచారం కోరగా దరఖాస్తు చేసి నెలలు దాటుతున్నా తమ బండారం బయటపడుతుందని సమాచారం ఇవ్వకుండా దాటవేత ధోరణి, నిర్లక్ష్య వైఖరితో ఉంటున్నారని తెలుస్తుంది.

**పేరు రావాలంటే పే చేయాల్సిందే...**
మంగపేట మండలంలో గత రెండు సంవత్సరాలుగా ముఖ్యంగా 2022 నుండి జరిగిన గిరిజనేతరుల భూ మార్పిడి విషయంలో రెవెన్యూ అధికారుల తీరు పలు విమర్శలకు తావిస్తుంది. మంగపేట మండలంలో కొంతమంది రెవెన్యూ అధికారులు నిభందనలకు విరుద్ధంగా భూ రికార్డులు మార్పిడి చేశారన్నది బహిరంగ రహస్యమే. కాసులకు కక్కుర్తి పడి ఎకరానికి 20 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకు కొంతమంది అధికారులు వసూలు చేసుకుని భూ రికార్డులు మార్పిడి చేస్తున్నారని గత రెండేళ్లుగా మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. మంగపేట తహసీల్ కార్యాలయంలో కొంతమంది వసూల్ రాజాల అవతారమెత్తారని, రైతుల ఆసరాను క్యాచ్ చేసుకున్న సదరు వసూల్ రాజాలు పహనీల కోసం, పట్టాదారు పుస్తకాల కోసం వచ్చే రైతుల వద్ద నుండి పైసలు వసూళ్ళు చేస్తున్నారనే విమర్శలు సైతం జోరుగా వినవస్తున్నాయి. మంగపేట మండలంలో రెవెన్యూ అధికారులు గిరిజనేతరుల దగ్గర ( ముడుపులు ) పైసలు తీసుకుని ఏజెన్సీ చట్టాలకు విరుద్దంగా గిరిజనేతరులకు దొంగ పట్టాలు చేస్తున్నారని, అక్రమ పట్టాలను రద్దు చేయాలని ఇటీవల ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ నాయకులు పేపర్ స్టేట్మెంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే .

**దళారుల దందా...**
తహసీల్ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది కన్నా దళారులే ప్రతీ రోజు ఉదయం 8 గంటలకే తహసీల్ కార్యాలయంకు చేరుకుని తమ దందా కొనసాగిస్తున్నారని కొంతమంది రైతులు బాహాటంగానే అంటున్నారు. రైతుల నుండి పైసలు వసూలు చేయడం కోసం ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు ఏజంట్లుగా పెట్టుకుని వసూళ్ళ పర్వం కొనసాగిస్తున్నారని మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది. మండలంలోని అకినేపల్లి మల్లారంలో ఒకరు, బ్రాహ్మణపల్లిలో ఒకరు, రాజుపేటలో ఒకరు, రమణక్కపేటలో ఒకరు, కొత్త మల్లూరు ( బెస్త గూడెం )లో ఒకరు, మల్లూరులో ఒకరు, చెరుపల్లిలో ఇద్దరు, బోరు నర్సాపురంలో ముగ్గురు, కోమటిపల్లిలో ఇద్దరు, ఓ బినామీ మీ సేవా నిర్వాహకుడు దళారుల అవతారమెత్తి నిత్యం తహసీల్ కార్యాలయాన్ని అంటిపెట్టుకునే ఉంటారని ప్రచారం జరుగుతుంది. ఎవరైనా రైతులు తమ భూమికి సంబందించిన పాత పహణీల కోసం రెవెన్యూ అధికారులను అడిగితే సవాలక్ష కారణాలు చెప్పి తప్పించుకుంటారని, అదే వారి ఏజెంట్లకు మాత్రం తహసీల్ కార్యాలయం వెలుపలికి కూడా ఇస్తున్నారని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. తమ భూమి సమస్య పరిష్కారం కోసం తహసీల్ కార్యాలయం చుట్టూ ఏండ్లు, నెలల కొద్దీ తిరగలేక అలసిపోయిన అన్నదాతలు దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో మంగపేట తహసీల్ కార్యాలయంలో గత కొన్నేండ్లుగా మూడు పహానీలు - ఆరు పాస్ బుక్కులు అన్న రీతిలో దళారీలు రాజ్యమేలుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

### అవకతవకలకు అడ్డగా తహసీల్ కార్యాలయం

**తాటి నాగరాజు - ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి**



మంగపేట తహసీల్ కార్యాలయం గత కొన్నేండ్లుగా అవకతవకలకు, అక్రమాలకు అడ్డగా మారింది. తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ ఆఫీసర్ల కన్నా బ్రోకర్ల హవానే జోరుగా నడుస్తుంది. గిరిజన చట్టాలు, 1 /70 యాక్ట్ , ఏజెన్సీ చట్టాలు, పెసా చట్టాలు , షెడ్యూల్ ప్రాంత ( ఐదవ షెడ్యూల్ ) నిభందనలు వ్యతిరేకంగా కొంతమంది రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా మంగపేట మండలంలో జరిగిన గిరిజనేతరుల భూ రికార్డుల మార్పిడిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి. విచారణ చేపడితే అధికారుల "బండారం" బయటపడుతుంది. అక్రమంగా చేసిన పట్టాలను రద్దు చేస్తే దళారీల దందా బయటకు వస్తుంది. దళారీలపై కేసులు నమోదు చేయాలి. అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

# కలవర పెడుతున్న కల్తీ ఆహారం!

భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండి రచుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ప్లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటే మిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిరచింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘూటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

# అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

**ప్రక్రియను విజయవంతం చేసిన ఇస్రో**
**ప్రపంచంలో నాల్గవ దేశంగా భారత్ ఖ్యాతి**
**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

బెంగళూరు :

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడిరచింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్ఎల్వీàలో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన పక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.



# పాతపాటే పాడిన మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచిన ఘనత నాదే**
**ఫార్ములా ఈ కార్ కేసులో పైసా అవినీతి లేదు**
**చిల్లర కేసులకు భయపడేది లేదంటూ పోస్ట్**

హైదరాబాద్ :

ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కెటిఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు.ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్న సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా ఈ కామెంట్స్ చేశారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడిరచారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'డిస్మిస్డ్ యూజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు. కాగా, ఈడీ విచారణకు హాజరయ్యే ముందు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో ఒకటి. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ నగరాన్ని కీర్తించారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. త్వరలోనే తప్పకుండా నిజం తెలుస్తుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## గాజులరామారంలో 5 దశాబ్దాలుగా నిత్య పూజలందుకుంటున్న చిత్తరమ్మ దేవి

- **చిత్తారమ్మదేవి 50 సంవత్సరాల స్వర్ణోత్సవాలకు భారీ ఏర్పాట్లు**
- **ఆలయ కమిటీ ప్రత్యేక చొరవతో దినదినం అభివృద్ధి చెందిన దేవాలయం**

# కొలిచిన భక్తుల కొంగుబంగారంగా వెలసిన అమ్మవారు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కేంద్రంలో ఐదు దశాబ్దాల క్రితం చిన్న ఆలయంలో వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలిచి నిత్య పూజలు అందుకుంటున్నారు. శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం దిన దిన ప్రవర్తమానమై నేడు సకల సౌకర్యాలతో కూడిన అతిపెద్ద దేవాలయంగా అభివృద్ధి సాధించింది.**

**కుత్బుల్లాపూర్**, (**నినాదం**):

ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా చిత్తారమ్మ అమ్మవారి జాతర ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ చిత్తారమ్మ దేవి వెలసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 2025 జాతర ఉత్సవాలను వేడుకలు జరుపుటకు ఆలయ కమిటీ కృతనిశ్చయముతో ఉండి ముందుకు సాగుతుంది. శ్రీ చిత్తారమ్మ దేవి గాజులరామారంలో వెలసి 50 సంవత్సరాలు నిండడంతో నిరంతరాయంగా ఘనమైన పూజలందుకొని 50వ సంవత్సరం స్వర్ణోత్సవ వేడుకలు ఘనమైన వేడుకలుగా నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు కేపీ వివేకానందు, ఎమ్మెల్సీ షంబిపూర్ రాజు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి తో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అత్యంత ఘనంగా జరిపేందుకు నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు అమ్మవారు గాజులరామారంలో వెలిచి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ చిత్తారమ్మ దేవి స్వర్ణోత్సవ జాతర వేడుకలకు ఆలయమును అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు.శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతరకు ఓ ప్రత్యేకత ఉన్నదని భక్తుల విశేష నమ్మకం.



### భక్తి శ్రద్ధలతో, నమ్మకముతో కొలిచే భక్తులకు

చిత్తారమ్మ దేవి కొంగుబంగారమై వరాలు ఇచ్చే తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే దేవతగా, భక్తుల పాలిట ఆరాధ్య దైవంగా అమ్మవారు నిత్య పూజలు అందుకుంటున్నారు.చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ప్రతి ఏటా ఉత్తరాయన పుణ్యకాలంలో జరుగుడం విశేషం. మకర సంక్రాంతి తర్వాత జరిగే అమ్మవారి జాతరకు ఎంతో ప్రాముఖ్యత, పవిత్రత సంతరించుకుంటుంది.

### ప్రధాన జాతర వారం రోజులపాటు

ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు, వేడుకలతో ఉత్సవాలు జరపడం విశేషం. అమ్మవారి జాతర వేడుకలకు గతంలో ఎక్కువగా వ్యవసాయదారులు ఉండడంతో అమ్మవారి జాతరకు ఎద్దుల బండ్లపై జాతరకు తరలి వచ్చేవారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల్లో వంటలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి, బంధుమిత్రులకు పెట్టి వారు తినేవారు. రాను రాను ఆలయం చుట్టూ నిర్మాణాలు పెరిగిపోవడం, కాంక్రీట్ జంగల్ గా గాజుల రామారం మారడంతో అమ్మవారి జాతర వచ్చే భక్తులకు ఆలయ సమీపంలో ఖాళీ ప్రదేశాలు కరువయ్యాయి. అయినా కూడా అమ్మవారి మీద భక్తితో పెద్ద సంఖ్యలో భక్తులు జాతరలో పాల్గొనడం విశేషం. వసతులు సక్రమంగా లేకపోయినా, స్థలం దొరకకపోయినాసరే అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.కొన్ని జాతరలు మారుతున్న కాలానుగుణంగా ఉత్సవాల ప్రాముఖ్యత తగ్గుముఖం పడుతున్నా గాజుల రామారం చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర మాత్రం ఐదు దశాబ్దాల కాలం గడిచిన అమ్మవారిపై భక్తులకు అపారమైన నమ్మకం పెరగడంతో పాటు రోజురోజుకు భక్తుల సంఖ్య అదే స్థాయిలో పెరగడం మరో విశేషం. ఈ జాతర జరిగే రోజులు పూర్తిగా ఆలయ పరిసరాలన్నీ గ్రామీణ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. ఆలయంలో జరిగే విశేష కార్యక్రమాలతో పాటు, ఆలయ పరిసరాల్లో ఎటు చూసినా అనేక దుకాణాలు, ఏర్పాటు కావడం, వీటితోపాటు ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేస్తారు. ఆలయానికి ఏ వైపు చూసినా రంగురంగుల విద్యుత్తు కాంతులు వెదజల్లే విద్యుత్ తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రధాన ఘట్టమైన అమ్మవారి కళ్యాణము, బోనాల చెల్లింపు ఆదివారం రోజున ఇసుక వేస్తే రాలనంత భక్తులు రావడం అమ్మవారిపై ఉన్న అపార భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఇష్టమైన ఒడిబియ్యం, బోనాలు సమర్పించుకోవడం శ్రీ చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాల ప్రత్యేకతగా సంతరించుకున్నది. శ్రీ చిత్తారమ్మ దేవి బోనాలు చెల్లింపు రోజు పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ళు, శివసత్తుల శిగాలు జాతర వేడుకలకు మరో ప్రత్యేకతగా పేరుగాంచింది. అమ్మవారి జాతరలో ప్రధానంగా అమ్మవారి ఊరేగింపు, అంటే పలహారం బండి ఊరేగింపు, భవిష్యవాణి కార్యక్రమాలు జాతరలో ప్రధాన ఘట్టాలు. శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ముగింపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యాన్ని ప్రసాదంగావండి భక్తులకు పంచి పెట్టడం ఆలయ కమిటీ ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహిస్తుంటారు. ప్రత్యేకంగా వండిన ఈ అమ్మవారి ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివస్తారు. అమ్మవారి ప్రసాదం భుజించుట కోసం భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతుంటారు.

అమ్మవారి జాతరలో ఏ లాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టగా, జిహెచ్ఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ముందు జాగ్రత్తగా పలు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎప్పటిలాగే ఈ సంవత్సరం 2025 సంవత్సరం గాజుల రామారం చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర 50వ సంవత్సర వేడుకల్లో భాగంగా స్వర్ణోత్సవ వేడుకలుగా నిర్వహించుటకు దేవాలయ కమిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టుటకు కావలసిన ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఈసారి నిర్వహించే స్వర్ణోత్సవ వేడుకలు జనవరి 17న ప్రారంభమై ఉత్తరాయణ పుణ్యకాలంలో జనవరి19 ఆదివారం రోజున ప్రధాన మహా జాతర నిర్వహించుటకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారి ఆలయ నిర్వాహకులు, చైర్మన్ కూన అంతయ్య గౌడ్ అమ్మవారి స్వర్ణోత్సవ జాతర వేడుకలపై మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ప్రతి ఏటా ఘనంగా జరుపుతున్నామని, భక్తుల, దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధిని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి కృపతో 50వ సంవత్సర స్వర్ణోత్సవ జాతర బ్రహ్మోత్సవాలు మరింత కన్నుల పండుగగా, భారీగా జరిపేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులందరూ సహకరించి అమ్మవారి స్వర్ణోత్సవ జాతర వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కూన ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్ బాలరాజు ఈ సందర్భంగా కోరారు.





## పక్కదారి పట్టిన సంక్రాంతి సంబరాలు

- బాబు ఏలుబడిలో జూదంగా మారిన పండగ
- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శలు



**కడప:** రైతుల, ప్లలెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపు కోవా ల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతు, పందెం రాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంప్లలెలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కొడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కాని ఈ సారి అన్ని జిల్లాల్లో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారని తెలిపారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందని చెప్పారు. బార్లు, బెల్టు షాపులు వెలిశాయాని చెప్పారు. మూడు ముక్కలాట, మంగతై, జూదం విచ్చలవిడిగా జరిగినట్లు చెప్పారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు జరిగినట్లు చెప్పారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయవనరులుగా మారాయని తెలిపారు. ఇదేనా చంద్రబాబు ఆశిం చిన స్వర్ణాంధ్ర అని ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరో గ్య, ఆనంద, సంపద ఆంధ్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిం చినట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా క్షీణించి అరాచక, ఆటవిక ఆంధ్ర ప్రదేశ్ అవుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు మృగ్యం


### మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీలో బట్టబయలు



**ఏలూరు, (నినాదం న్యూస్):** ఏలూరు ఆస్పత్రిలో సౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. రోగులు ఇక్కట్లు పడుతున్నా పట్టింపు లేదు. తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయగా, ఇదే విసయం బయటపడింది. మంత్రి అక్కడి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాల స్థాయిలో సౌకర్యాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. రోగులను తీసుకెళ్లేందుకు వీల్‌ఛైర్లు కూడా లేకపోవడం దారుణ మన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంద న్నారు. శౌచాలయాల నిర్వహణ దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని.. లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు
- పి-4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్
- ఆదాయం పెంచి రాష్ట్ర గతిని మార్చే ప్రయత్నం
- గతంలో ఐటి అంటే ఎగతాళి చేశారు
- గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు
- పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, (నినాదం న్యూస్) :** 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారీగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఆంధప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. 'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళు _న్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు 'గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్, విమానాశ్రయాలకు పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గో÷-దలెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. 'నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు.

# కుంభమేళాలో శ్రీవారికి నిత్యపూజలు


### దశాశ్వమేధ ఘాట్ వద్ద తిరుమంజనం



**తిరుమల:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహాకుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికి లోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, మొదలైన పంచ సూక్తా లను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చక్రతాళ్వార్‌నుమంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ చక్రతాళ్వార్ కు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.



## పాకల బీచ్ వద్ద ఆరుగురు గల్లంతు



**ఒంగోలు (నినాదం న్యూస్) :** ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంత య్యారు. స్థానిక మత్స్యకారుల సాయంతో మెరైన్ పోలీసులు.. గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. ఇద్దరు బాలికలు, యువ కుడి మృతదేహాలు లభ్యమయ్యాయి. మతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

## ఆమె డాక్టర్ కాదు.. నకిలీ డాక్టర్

- రోగులను నిలువు దోపిడి చేయడమే పని
- తిరుపతి రుయా ఆస్పత్రిలో ఘటన




**అమరావతి, (నినాదం న్యూస్) :** రోగుల ప్రాణాలను కాపాడే వారిని వైద్యో నారాయణ హరీ అంటారు. కాని ఓ కిలాడీ నకిలీ డాక్టర్ అవతారమెత్తి రోగుల వద్ద ఉన్న నగదు, బంగారు ఆభరణాలను చోరీ చేయడం వృత్తిగా ఎంచుకొని చివరకు కటకటాలపాలై ఊచలు లెక్కబెడుతుంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో జరిగిన ఘటన వివరాలు తెలుసుకుందాం. వైఎస్సార్ జిల్లా వల్లూరుకు చెందిన శ్రీవాణి అనే యు వతి అనస్తీషియా టెక్నీషియన్ అంటూ రోగులను నమ్మించి మోసాలకు పాల్పడుతుంది. రెండు రోజుల క్రితం వెస్లీ అనే మహిళ గాయాలతో రుయా ఆస్పత్రికి వచ్చింది. ఆమెను పరిచయం చేసుకున్న నకిలీ డాక్టర్ స్కానింగ్ కోసం థియేటర్‌లోకి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న నగలు తీసేయాలని సూచించగా ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చైన్లు, రెండు బంగారు గాజులు తీసి యువతి చేతికి ఇచ్చి బయట ఉన్న తన భర్తకు ఇవ్వాలని కోరింది.

అయితే ఇక్కడే నకిలీ డాక్టర్ చేతి వాటం ప్రదర్శించి బంగారు గొలుసును తన బ్యాగులో వేసుకుని మిగిలిన వస్తువులను వెస్లీ భర్త చేతికి ఇచ్చిం ది. తన భార్యపై మరో చైన్ ఉండాలని భర్త విక్టరీ నిలదీయడంతో తనకేమి తెలియదంటూ ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. స్కానింగ్ నుంచి బయటకు వచ్చిన వెస్లీ నగలు చూసి అందులో ఒక చైన్ లేకపో వడాన్ని గమనించి సెక్యూరిటీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టి పట్టుకున్నారు. ఆమె బ్యాగులో ఉన్న బంగారు చైన్‌ను గుర్తించి పోలీసులకు అప్పగించారు.

## ఇస్రో ఘనతపై శాస్త్రవేత్తలను అభినందించిన వైఎస్ జగన్



**అమరావతి, (నినాదం న్యూస్) :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించడం పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు ద్వారా (ఛేజర్), (టార్గెట్) అనే రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించారు. ఈ శాటిలైట్లను విజయ వంతగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం (ఛేజర్), (టార్గెట్) ఉపగ్రహాలను రోదసిలో డాకింగ్ ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ట్విటర్ వేదిక ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందన లు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ఉపగ్రహాలను విజయవంతంగా డాకింగ్ చేయడం అద్భుతమైన మైలురాయని కొనియాడారు. ఈ విజయం రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యకలాపాలకు కీలకమైన ముందడుగు వేస్తుందని ఆకాంక్షించారు.

## బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి

### ప్రముఖులకు భద్రత లేకుండా పోయింది - పలువురు రాజకీయ నేతల విమర్శలు

**ముంబై:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడిపై శివసేన (యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది స్పం దించారు. మహాయుతి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆరోపించారు. ముంబయిలో ప్రముఖులపై వరుసగా దాడులు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవట్లేదని ప్రియాంక మండిపడ్డారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గం నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో న్యాయం కోసం ఆయన కుటుంబం ఇంకా వేచి చూస్తోందని అన్నారు. నటుడు సల్మాన్ ఖాన్‌పై హత్యా ప్రయత్నాలు జరుగుతున్నా.. ప్రభుత్వం తగిన రక్షణ కల్పించకపోవడంతో ఆయన బాంద్రాలోని తన ఇంటికి బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రముఖులు ఉండే ప్రాంతాలలో కూడా ప్రభుత్వం తగిన భద్రత ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఉదాసీనత కారణంగా నిందితులు చట్టానికి భయపడట్లేదు. ప్రముఖులపై జరుగుతున్న వరుస దాడులే దీనికి నిదర్శనం. ఎన్సీపీ(ఎస్పీ) ప్రతినిధి అన్నారు. సైఫ్‌పై జరిగిన దాడితో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ముంబయిలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. సెలబ్రిటీల నివాసాలు అధికంగా ఉండే సురక్షిత ప్రాంతమైన బాంద్రాలో ఇటువంటి ఘటన జరగడం ఆందోళనకరం. ముంబ యిలో హింస, దోపిడీలు, దాడులు వంటి ఘటనలు ఈ మధ్య తరచూ వెలుగులోకి వస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్ష అన్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి గురించి వినగానే షాక్ అయ్యాను. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. నిందితులపై కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఇంత సురక్షిత ప్రదేశంలో ఉంటున్నా.. ప్రముఖ నటుడిపై దాడి జరగడం ఆందోళనకరం. గతంలోనూ సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు జరిగాయి. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ మరణించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై భద్రతా అంశంలో ప్రశ్నలు తలెత్తున్నాయి. గుజరాత్ జైల్లో ఉన్న గ్యాంగ్ స్టర్ నిర్భయంగా తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. సెలబ్రి టీలకే ప్రభుత్వం భద్రత కల్పించలేకపోతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదు. సాధారణ వ్యక్తులను పక్కన పెట్టండి. సొంత భద్రత ఉన్న సెలబ్రిటీలకు కూడా రక్షణ లేదు. ఒక పద్మశ్రీ గ్రహీతకు ప్రభుత్వం ఇచ్చే రక్షణ ఇదేనా? రాష్ట్రంలోని పోలీసులు అందరూ అధికార నాయకుల నివాసాల వద్ద ఉంటే రాష్ట్ర శాంతిభద్రతలను ఎవరు చూస్తారని సంజయ్ రౌత్ అన్నారు. సైఫ్ అలీఖాన్ వంటి పెద్ద స్టార్‌పై దాడి జరగ డం దురదృష్టకరం. దీనికి కారణమైన వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రముఖులకు, ప్రజలకు సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద ని సుప్రియా సూలే అన్నారు. ఈ ఘటనపై భాజపా ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ నటుడిపై దాడి కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోందన్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టమని.. వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దోపిడీ చేయాలనే ఉద్దేశంతో దుండగుడు ఇంట్లోకి ప్రవేశించి నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

- 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు
- మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్‌పై ఒత్తిడి తగ్గుదల
- ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక.
- బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీలతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం, జనవరి 16(నినాదం న్యూస్):** మార్కెట్‌లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతు న్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100కోట్లలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగాఉండాలన్నారు. హైదరాబాద్‌లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈమార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామా బాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్‌లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తు న్నామని, రైతులకు వ్యాపారులకు సౌక ర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్ట పోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగా యల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దుల పల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారు లకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణా లను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంత రావు, రమేష్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్.. ఓ వరం

- కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్
- ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ పత్రం అందజేత



**ఖమ్మం, జనవరి 16 (నినాదంన్యూస్):** పేదలు, మధ్యతరగతి ప్రజానీకం అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరం లాంటిదని కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం నగరంలోని రాపర్తినగర్‌కు చెందిన ఎలగందుల విజయలక్ష్మి.. హైదరాబాద్ లోని నిజాం వైద్య, విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.1,05,000 ఎల్ఓసీ పత్ర%శీ% మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం..ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..ఎలగందుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఎల్ఓసీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన, అత్యవసర చికిత్స అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. ఇప్పటికే అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేశామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి.. ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వే



**ఖమ్మం,జనవరి 16(నినాదం న్యూస్):** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో రేషన్ కార్డుల సర్వే ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం నిరుపేద కుటుంబాల రేషన్ కార్డుల జారి ప్రక్రియలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు అర్హులైన లబ్ధిదారుల సర్వే లో భాగంగా గురవారం 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ గారి పర్యవేక్షణలో ప్రారంభించడం జరిగింది.ఈ సర్వే నిమిత్తం అధికారులు మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా ఎటువంటి అపోహలకు గురికాకుండా అర్హులైన లబ్ధిదారులకు తగు సమాచారాన్ని ఇచ్చి వారి ఇంటి వద్దనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందావలసిన అవసరం లేదని తెలియజేస్తూ ఈ సర్వే కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, ఎక్స్ కౌన్సిలర్ వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, తోకల ప్రభాకర్ గుత్తి నవీన్, బాబి నిమ్మల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల




**సత్తుపల్లి, జనవరి 16 (నినాదం న్యూస్):** కల్లూరు మండలం లింగాల, యర్రబోయినపల్లి, చంద్రుడపట్ల గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులను పరామర్శించారు. లింగాల గ్రామంలో మట్టూరి భద్రయ్య, కట్టా పుల్లయ్య ని, యర్రబోయినపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో సాయిన్ని అప్పారావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. చంద్రుపట్ల గ్రామంలో వల్లభనేని భద్రయ్య ని పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఈ క్రమంలో చంద్రుపట్ల హెల్త్ సెంటర్ ని చెన్నూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ ని నుంచి కల్లూరు కు మార్చమని స్థానిక ప్రజల కోరడం తో వెంటనే డి.హెచ్.ఎం.ఓతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా చంద్రుపట్ల పాఠశాలకి అదనపు గదులు కావాలని కోరగా డిఈఓ తో చర్చించి అదనపు గదులు కేటాయించే విషయం పై ఎమ్మెల్యే తో చర్చించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు,ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌నాయకులు పసుమర్తి చందర్రావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, పోట్రు సత్యం, దిరిశాల నరసింహారావు, కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పోరేషన్ ఎదుట అర్పీల ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం న్యూస్) :** సమగ్ర కుటుంబ కుల గణన సర్వే చేయలేదనే సాకుతో నవంబర్ నెల వేతనం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తు రిసోర్స్ పర్సన్ లు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) లో రిసోర్స్ పర్సన్ లుగా పనిచేస్తున్న తమకు ఆరోగ్య ఇతర సమస్యల కారణంగా సర్వే చేయలేదని వేతనం ఇవ్వకపోవడం పై గురువారం ఉదయం ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ప్రతినిధులు స్వర్ణలత మాట్లాడుతు... సర్వే చేయని కారణాలను ఉన్నతాధికారులకు నివేధించిన టూర్ డైరీలను సబ్ మీట్ చేయలేదని వేతనం నిలుపుధల అన్యాయం అన్నారు. ఆర్ పిలకు వచ్చే నెల వేతనం నిలుపుధల చేయడం వలన అర్థిక ఇబ్బందులు వస్తాయని వేంటనే జీతాలును విడుధల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బల్దియా అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన కలెక్టర్



**ఖమ్మం, జనవరి16(నినాదం న్యూస్):** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## పసుపు రైతుల కృషి వల్లే పసుపు బోర్డు

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఎర్పాటు కోసం దశాబ్దాలుగా రైతులు ఉధ్యమిస్తున్నారని, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడికి తలోగ్గి కేంద్రం నిజామాబాద్ లో ఏర్పాటు చేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పై ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు తక్షణం వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. విజ్ఞత లేకుండా ఎంపి మాట్లాడిన తీరును ఖండిస్తున్నాం అని తెలిపారు. పసుపు రైతుల కృషి వల్లే పసుపు బోర్డు ఏర్పాటు జరిగితే పసుపు రైతులు లేకుండా బోర్డు ప్రారంభించడం మూర?త్వం అన్నారు. ఎలాంటి విధివిధానాలు లేకుండా, ఓ హెూటల్ లో పసుపు బోర్డు ప్రారంభం ఏంటి అని ప్రశ్నించారు. పసుపు బోర్డు అంబాసిడర్ కారు తో పోల్చిన ఎంపీ ప్రస్తుతం ఏర్పాటు చేసిన బోర్డు పై ఇప్పుడు ఏం చెబుతారు అని అన్నారు. స్పై సెస్ బోర్డు పక్కనే.. పసుపు బోర్డు ఏర్పాటు చేసి ప్రకటనలకు పరిమితం చేయవద్దు అని ఎమ్మెల్యే కోరారు. త్వరలో బి. ఆర్.ఎస్. మూత పడటం ఖాయం అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్పా గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మునిపల్లి సాయిరెడ్డి, బాగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి కరపత్రాలు ఆవిష్కరణ




**ఆళ్లపల్లి జనవరి 16 నినాదం న్యూస్):**ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ఆదివాసీ అధ్యక్షుడు పాయం రమేష్ అధ్యక్షతన ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి పలు డిమాండ్లపై కరపత్రాలు ఆవిష్కరణ చేసి భద్రాచలం ఐటీడీఏలో జరిగే మహాధర్నాను గిరిజన ఆదివాసి బిడ్డలందరూ జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. తదనంతరం వారు మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖలోని 29 విభాగాల జీవోలను కలిపి 100% ఆదివాసీల రిజర్వేషన్ కు ప్రతిష్టమైన చట్టమును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన, లంబాడీలకు యస్ టి హెూదా రద్దు చేయాలని 1/70 యాక్టు ఎల్టిఆర్ పిసా ఆర్వోఎఫ్ ఆర్ చట్టాలను ప్రభుత్వ అధికారులు పటిష్టంగా అమలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు గొగ్గెల వినోద్, కల్తీ వెంకటేశ్వర్లు, ఎట్టి సుందర్,రామయ్య, ఏడుల్ల అగ్ని, తదితరులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దొంగతనం చేదించిన సిసిఎస్, జీడిమెట్ల పోలీసులు




**కుత్బుల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్):** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి సుభాష్ నగర్ లోని ఓ స్క్రాప్ గోడౌన్ లో ట్రక్కుతో సహా రాగి(కాపర్) స్క్రాప్ ను దొంగిలించిన కేసును బాలానగర్ సీ సీ ఎస్, జీడిమెట్ల పోలీసులు చేదించారని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం జనవరి 11వ తేదీన సుభాష్ నగర్ లో నిర్వహిస్తున్న ఓ స్క్రాప్ దుకాణంలో చోరీ జరిగినట్లు స్క్రాప్ యజమాని గోపిరెడ్డి బాలకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీలో భాగంగా దుకాణంలో ఉన్న నగదు తో పాటు కాపర్ స్క్రాప్ తో నిండిన ట్రక్కులు అపహరించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



స్క్రాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కేసును చేదించి 5 గురు నిందితులను గుర్తించి షాపూర్ నగర్ లో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు పాతనేరస్థులుగా గుర్తించారు. వారి వద్ద నుండి7లక్షల 64వేలు నగదును, 7లక్షల విలువ గల ఒక టన్ను కాపర్ స్క్రాప్ ను, 3 చెరవాణిలు, నాలుగు లక్షల విలువైన 2 అశోక్ లైలాండ్ ట్రక్కులు పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ 18.64 లక్షల అంచనా. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన జీడిమెట్ల పోలీసులు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని డిసిపి తెలిపారు. చోరీకి పాల్పడిన వారిలో సయ్యద్ ఫిరోజ్ ,మహమ్మద్ ఆలం,అస్లాం ఖాన్,మహమ్మద్ గఫూర్ మరొకరు సోహైల్ పరారీ లో ఉన్నట్లు వీరిపై గతంలో హయత్ నగర్,పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో సైతం దొంగ తనం కేసులు ఉన్నట్లు బాలానగర్ డి.సి.పి సురేష్ కుమార్ వివరించారు .

## చోరికి పాల్పడిన ఇద్దరి అరెస్టు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని గౌతం నగర్ లో ఈ నెల 4న




మహిళ మెడలోనుంచి గొలుసు దొంగతనం చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు మూడవటౌన్ ఎస్ఐ తెలిపారు. స్థానికంగా గౌతం నగర్ కు చెందిన సాయి, కిర్తిరాజ్ లపై పాత కేసులు ఉన్నాయి. గతంలో చోరిలు చేసిన అనుభవంతో మహిళ మెడలోనుంచి సాయి గోలుసు దొంగతనం చేశాడని, అతడికి కిర్తిరాజ్ సహకరించడని ఎస్ఐ తెలిపారు. ఇద్దరిని సాంకేతిక సహాయంతో పట్టుకుని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పెర్కోన్నారు.

## కాపా లోహిత జన్మదిన వేడుకలు.. విద్యార్థినికి సాయం




**వైరా, జనవరి 16 (నినాదం న్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్బుల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా సాయిబాబా మందిరంలో గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నర్సింగ్ చదువుతున్న అష్టగుర్తికి చెందిన విద్యార్థిని కొమ్మోజి శ్రావణి కి ఆర్థిక సాయం అందించారు తదుపరి అనారోగ్యంతో బాధపడుతున్న మంతెన రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లోని రెండు క్లబ్బులు కూడా సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయని అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పేదలను నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు అనంతరం క్లబ్బు సభ్యుల మధ్య కేకులు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ కిషన్‌రాయి చెరుకూరి శ్రీనివాసరావు మీల్స్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, 21న ఇంటర్వ్యూలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.కేశవ ప్రసాద్ తెలిపారు. కళాశాలలో 8 ప్రొఫెసర్, 2 అసోసియేట్ ప్రొఫెసర్, 28 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 18 మంది జూనియర్ రెసిడెంట్, 7 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో చూడాలని కోరారు. ఈ నెల 17 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని సాయంత్రం 4 గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. ఈ నెల 21న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.


## బిజెపి బలోపేతానికి నిరంతరం పాటుపడాలి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు
### బిజెపి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత్ రెడ్డి




**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):** బిజెపి బలోపేతానినికి నిరంతరం పాటుపడాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం చేవెళ్ల నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన అత్తెలి అనంత్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసింహా రెడ్డిని సేవెళ్ళ మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అనంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని సూచించారు. పార్టీలో ఉన్న అందరి కలుపుకుని పార్టీ కోసం పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, చాకలి శీను, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి విజయసింహారెడ్డి బాల్రెడ్డి ప్రవీణ్ రెడ్డి మహేందర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న తుది జాబితా



**మల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా 25న తుది జాబితాకు తెలుపనున్నారు. మండల సర్వేలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, మల్లాపూర్ తహశీల్దార్ వేర్ సింగ్, ఎంపిడిఓ, అగ్రికల్చర్ ఏవో లావణ్య అధికారులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారునిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తహసీల్దార్ కు ఫిర్యాదు



**నర్సంపేట, జనవరి 16(నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆర్డీఓ, తహసీల్దార్ కు గురువారం ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జిఓ కాలనీ లోని 111 సర్వే నెంబర్ లో 3ఎకరాలలో ఇంటితో కర్ర కోత మిషన్ ఏర్పాటు చేసుకున్నాడు. ఆ భూమి ప్రక్కన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించుకోవడం జరిగింది. అదే విదంగా మల్లంపల్లి రోడ్డు లో అక్రమంగా ఫంక్షన్ హాలు, ఖానాపురం రోడ్డు లో నర్సంపేట మునిసిపల్ అనుమతి లేకుండా ఫంక్షన్ హాలు నిర్మాణం చేసుకోవడం జరిగింది. దొమ్మటి సత్యం అక్రమంగా ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని రాజేందర్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో డిమాండ్ చేశారు.నర్సంపేట, జనవరి 16(నినాదం ):నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆర్డీఓ, తహసీల్దార్ కు గురువారం ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జిఓ కాలనీ లోని 111 సర్వే నెంబర్ లో 3ఎకరాలలో ఇంటితో కర్ర కోత మిషన్ ఏర్పాటు చేసుకున్నాడు. ఆ భూమి ప్రక్కన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించుకోవడం జరిగింది. అదే విదంగా మల్లంపల్లి రోడ్డు లో అక్రమంగా ఫంక్షన్ హాలు, ఖానాపురం రోడ్డు లో నర్సంపేట మునిసిపల్ అనుమతి లేకుండా ఫంక్షన్ హాలు నిర్మాణం చేసుకోవడం జరిగింది. దొమ్మటి సత్యం అక్రమంగా ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని రాజేందర్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ 12 వేలు ఇవ్వాలి



**నర్సంపేట, జనవరి 16(నినాదం న్యూస్):** నియోజకవర్గం లో ఉపాధిహామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 12 వేలు ఇవ్వాలని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీ ఆర్ఎస్ పార్టీ నర్సంపేట రూరల మండల ముఖ్య నాయకుల సమావేశం రూరల్ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల పార్టి అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ రకమైన ఆంక్షలు పెట్టి పేదలకు 12 వేలు తగ్గించే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు.ఉపాధి లేని వారే కార్డు ను కలిగి ఉన్నారని అట్టి కార్డు ఉన్న వారికి భూమి ఉన్నదని అదేవిధంగా పనీ చేయలేదని 12 వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.కొన్నీ ఆనారోగ్య కారణాల వల్ల పనికి పోకుంటే వారు అనర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు.5 గుంటలు,10 గుంటలు,20 గుంటలు భూమి ఉన్నవారు ఎలా అనర్హులు అవుతారని ప్రశ్నించారు.ఎలాంటి అంక్షలు లేకుండా ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోటురి రవి,కోడారి రవి,భూక్యా వీరన్న,కడారి కుమారస్వామి,జర్పుల వీరన్న,కందుల రాజీ రెడ్డి,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,చుండు ప్రశాంత్,తుత్తూరు రమేష్ తదితరులు ఉన్నారు.

## నకిలీ మీ సేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్తగా ఉండాలే

- జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రభుత్వం కొత్త మీ సేవ సెంట ర్లను ఏర్పాటు చేయబోతుందని, ఈ క్రమంలో సోషల్ మీడి యాలో మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపా రు. ప్రభుత్వం ఏర్పాటు చేయ బోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను రూపొందించారని తెలిపారు. పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలే

- లీడ్ బ్యాంకు మేనేజర్ అంగోత్ తిరుపతి




**మహాముత్తారం, జనవరి 16(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కల్గి ఉండాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ అంగోత్ తిరుపతి అన్నారు. గురువారం జయశంకర్ భూపా లపల్లి జిల్లా మహాముత్తారం మండలం గండికమారం గ్రామ పంచాయతీలో ఆర్థిక అక్షరా స్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలోప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా అవసరమని, ఖాతాదా రులకు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలైన పీఎం ఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవైలాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని, సైబర్ క్రైం బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ కౌన్సిలర్ మారగోని రాజేష్, సీఏ శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



**మహాముత్తారం, జనవరి 16(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో మార్క తేజ స్మారకార్థం నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో మహాముత్తారం గ్రామానికి చెందిన దాసరి విష్ణు, గజ్జల శివ మొదటి బహుమతి, బోర్లగూడెం గ్రామానికి చెందిన రాజారాం, రాజన్నలు రెండో బహుమతి, దాసరి మహేష్ ఎండి సలీం మూడో బహుమతి, మార్క రణదీప్, వేముల ఓంకార్ లు నాలుగో బహుమతులు అందుకున్నారు. మొదటి బహుమతిగా రూ.4వేలు రైసింగ్ యూత్, మారపాక రాజేంద్రప్రసాద్, రెండవ బహుమతి రూ.3వేలు తేజవిఎస్ తేజ లయన్స్, మూడవ బహుమతిగా రూ. 2వేలు కాటారం లక్ష్మయ్య, నాలుగో బహుమతిగా రూ.1000లను వారు గడ్డం గణపతి రమేష్ బ్రదర్స్ ప్రధానం చేశారు. అలాగే వేముల మధుకర్, చీటూరి కౌశిక్ లు కలసి క్రీడాకారులకు షటిల్ కాక్స్ అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు. క్రీడాభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం గోవిందరావు పేట మండలం పస్రా గ్రామ పంచాయితీ పరిధిలోని నేతాజీ గూడెంలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి శ్వేత, జెఏబిసి అంజుమ్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## గట్టమ్మ తల్లి జాతరకు నిధులు కేటాయించాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆదివాసీ నాయకపోడు గిరిజన గట్టమ్మతల్లి జాతరకు నిదులు కేటాయించాలని ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రాకు ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులు వినతిపత్రం అందజేశారు. ఆదివాసి నాయకుడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గురువారం ఐటీడీఏ పీవోను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను పురస్కరించుకొని ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసి నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన గట్టమ్మ తల్లి జాతర నిర్వహించబడుతుందని అన్నారు . ఫిబ్రవరిలో జరిగే మినీ గట్టమ్మ జాతరలో గిరిజన గట్టమ్మ దేవాలయానికి నిధులు కేటాయించాలని అన్నారు. నెల రోజుల ముందే భక్తులు మినీ మేడారానికి పోటెత్తుతున్నారని, ఈ క్రమంలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత కోసం నిధులు వెంటనే కేటాయించి పనులు ప్రారంభించాలని చూడాలని పీఓను వినతిపత్రం ద్వారా కోరారు. అలాగే మేడారం జాతర వారం ముందు శుద్ధి పండగ చేసి గట్టమ్మ తల్లికి రంగులు వేయడం జరుగుతుందని, పూజారులకు భవన నిర్మాణాలు భక్తులకు వేచి ఉండడానికి గట్టమ్మ సత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివాసీ నాయకపోడు గిరిజన సంప్రదాయాలతో కూడుకున్న లక్ష్మీ దేవర్ల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఎదురు పిల్ల పండగ నిర్వహించడం జరుగుతుందని. ఎదురు పిల్ల పండగకు గిరిజన అభివృద్ధి నుండి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు గట్టమ్మ పూజారులు కొత్త సదయ్య, ఆకుల మొగిలి, కొత్త లక్ష్మయ్య, కొత్త రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి



**నర్సంపేట, జనవరి 16(నినాదం న్యూస్):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి జరిగిందని రాష్ట్ర రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్బంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు అట్టి నిధులతో పట్టణంలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని పాకాలకు రంగయ్య చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గం లో గొలుసుకట్టు చెరువులు, ఉగాది రోజు మత్తలు పడుతున్నాయంటే అవి పెద్ది చేసిన కృషి వల్లే సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నాయని గుర్తు చేశారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టఫ్ అండ్ కో నిధులు నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని,ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదన్నారు.దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు క్లస్టర్ బాధ్యులు బండి రమేష్ ,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్ ,నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా రాయిడు కీర్తి దుష్యంత్ రెడ్డి ,గందె పద్మా చంద్రమౌళి దేవుజు తిరుమల సదానందం రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ,బాణాల ఇందిర రాంబాబు ,పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డ్ అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు దొంగల సురేష్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి, ్నండెబోయిన కోటి, ఆబోతు రాజు యాదవ్ ,నాయిని వేణు ,నరేందర్ రచ్చ రఘు, మద్దెల సాంబయ్య ,రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరమండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక



**భూపాలపల్లి, జనవరి 16 (నినాదం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు,ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతి పరిధిలోని కుందూరుపల్లిలో జరుగుతున్న రైతు భరోసా విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# శబాష్... సంజీవరావు

- 62వ సారి రక్తదానం చేసిన కొలుగూరి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** భూపాలపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, రక్తదాత అయిన కొలుగూరి సంజీవరావు 62వ సారి రక్తదానం చేసి అందరి మన్ననలు పొందుతున్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా మరోమారు రక్త దానం చేసి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. రేగొండ మండలం గూడేపల్లి గ్రామానికి చెందిన సంజీవరావు సుమారు 40 సంవత్సరాల నుంచి భూపాలపల్లి పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో ఉపాధ్యాయునిగా, ప్రధాన ఆచార్యులుగా పనిచేస్తున్నారు. కవి రచయితగా ఎన్నో అవార్డులు అందుకున్న ఆయన సామాజిక సేవలో సైతం తనవంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సామాజిక సేవలో భాగంగా రక్త దానంలో చిట్యాల మండలం జడలపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకున్న ఆయన అనేక మార్లు రక్తదానం చేశారు. భవిష్యత్తులో సైతం రక్తదానం చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని సంజీవరావు తెలిపారు. కాగా 62వ సారి రక్తదానం చేసిన సంజీవరావును తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజనీ కుమార్, టీమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యునిగా చంద్రం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యునిగా మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ జాజ చంద్రంను నియమించినట్లు బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడమే లక్ష్యంగా అనుభవం ఉన్న సీనియర్ నాయకులు జాజ చంద్రంను తాడ్వాయి మండల సమన్వయ కమిటీ సభ్యునిగా నియమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య నేతృత్వంలో కొండూరి నరేష్, దిడ్డి మోహన్ రావు ,ఆర్ శ్రీనివాస్ రెడ్డి ,రాజమౌళి, జీడి బాబు, గోపనపల్లి కొమురయ్య, పాయం నర్సింగరావు సభ్యులుగా స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని నియమించినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచే పార్టీ క్యాడర్ ను స్థానిక ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నట్లు ఆమె ఈ సందర్బంగా పేర్కొన్నారు.

## క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ పరిశీలన



**మహాముత్తారం, జనవరి 16 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్పరిశీలించారు. గురువారం మహాముత్తారం మండలం బోర్లగూడెం, మహాముత్తారం గ్రామ పంచాయతీలలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు బరోసా పథకం అమలు, మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక



**నూతనకల్ జనవరి 16 (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్టమైన కార్యచరణను అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి బాలు అన్నారు. గ్రామసభల ద్వారా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డు లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా వివిధ గ్రామాలలో గ్రామసభ ఈనెల 21 నుండి 24 తారీఖు వరకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈనాటి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జనవరి 16 (నినాదం న్యూస్):** రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైన అటవీ భూములకు అనుమతులు వెంటనే మంజూరు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.

# 31న మొగిలిగిద్దకు ముఖ్యమంత్రి : కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, జనవరి 16 (నినాదం ) :** షాద్ నగర్ నియోజక వర్గంలోని ఫారుక్ నగ^ర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ఉన్నత పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ నెల 31న నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నందున పూర్వ విద్యార్థులు, ప్రొఫెసర్ హర గోపాల్, స్థానిక శాసనసభ్యులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామవాసి ప్రొఫెసర్ హర గోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించగా ముఖ్యమంత్రి అంగీకరించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలవిద్యార్థిని విద్యార్థులకు అభివృద్ధికి పునాది అని పాఠశాలలో కావలసిన వసతులు, నూతన భవన నిర్మాణానికి రెండు రోజుల్లో అధికారుల బృందం స్థానిక ఆర్డిఓ ఆధ్వర్యంలో అన్ని వివరాలు సేకరించి కావలసిన పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర వసతులు ఏర్పాటుకు స్టేజ్ కన్సల్టెన్సీలను పిలిచి ప్రణాళిక సిద్ధం చేయడంతోపాటు, ఈ పాఠశాలలో ప్రధానోపధ్యాయులు లేరని ఇన్చార్జ్ ప్రధానోపధ్యా యుడు ప్రస్తుతం పని చేస్తున్నారని తెలిపినందున వెంటనే మంచి చురుకైన పని తనం ఉన్న ప్రదానోపధ్యాయుడిని నియమించవల సిందిగా అక్కడే ఉన్న డిఈవోను ఆదేశించారు. జూనియర్ కళాశాలలో అటెండర్ లేరని తెలిపినందున వెంటనే రెండు




రోజుల్లో కాలేజీకి అటెండరును నియమించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో కావాల్సిన రోడ్లు డ్రైనేజీ పనులను ఆర్డిఓ గారి ఆధ్వర్యంలో సంబంధిత పిఆర్ డిపార్ట్మెంట్ అధికారు లు పనులు చేపట్టుటకు ముందస్తు అనుమతులు తీసుకుంటారని అన్నారు. ఆరోగ్యపరంగా గ్రామానికి సబ్ సెంటర్ ఏర్పాటు, నీటి వసతి ఏర్పాటు గురించి పూర్వ విద్యార్థులు అడిగిన విధంగా పాలమూరు రంగారెడ్డి ద్వారా నీటి సరఫరా గురించి ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా గ్రామానికి పాఠశా లకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమెల్యే వీరపల్లి శంకర్ మాట్లాడుతూ మొగిలిగిద్ద చరిత్రగలిగిన ఊరని, ఈ పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ఉస్మానియా వీసి మల్లారెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి పెద్దలు చదివిన పాఠశాలకు ఎంతో విశిష్టత ఉందని, శేషజీవితంలో హరగోపాల్ లాంటి వారు సమాజ సేవా దృక్పథంతో ముఖ్యమంత్రిని ఈ పాఠశాల 150 సంవత్సరాల ఉత్సవాలకు తీసుకురావడం గర్వకారణం అని అన్నారు. గతంలో ఈ పాఠశాల సందర్శించినప్పుడు రోడ్డు ముందు కాంపౌండ్ వాళ్ళ, మహిళా ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు సౌకర్యం అడగానే కట్టించటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలకు రానున్నందున నా వంతు సహకారం ఉంటుందని, ఈ యొక్క పాఠశాలలను అభివృద్ధి చేయడంలో అన్ని వసతులు కల్పిస్తామని, ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల లేదని అందువల్ల కాలేజీ ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రికి విన్నవించి ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తాను చదివిన పాఠశాల గ్రామంకు మేలు చేస్తే జీవితకాలం తృప్తి చాలా బాగుంటుందన్నారు. స్వాతంత్రం రాకముందే ప్రారంభమైన స్కూల్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్సవాలకు అంగీకరించడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందని, దీంతో ఈ గ్రామానికి పాఠశాల అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పాల్గొనే సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులరులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో డిఇఓ సుశిందర్ రావు, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీవో సరిత, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా ఫీల్డ్ సర్వేపై తహసీల్దార్ సూచనలు



**కొడంగల్ నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే రైతుభరోసా కి సంబంధించిన ఫీల్డ్ వర్క్ పై గురువారం కొడంగల్, దుద్యాల మండలాల తహసీల్దార్‌లు విజయ్ కుమార్, కిషన్ నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్‌లు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సూచనల మేరకు తహసీల్దార్ లు వ్యవసాయ అధికారులు సమాలోచనలు చేశారు. గ్రామాల్లో సర్వేనంబర్ ల ఆధారంగా సాగుభూముల వివరాలు,సాగుచేసే పంటల వివరాలు,ప్రతిరైతు పొలానికి వెళ్ళి వివరాలు సేకరించాలని సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు హిమబిందు,పూజ, డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, ఏఈఓ లు జ్యోతి, మాణికేశ్వరీ, భావన, రాజు, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు జువ్వాడి కృష్ణారావు పరామర్శ



**మల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు. మండల కేంద్రమైన మల్లాపూర్ లోని మాట్ల గంగాధర్ తండ్రి ఏనుగు నరసయ్య, ఏనుగు కొండయ్య ల తండ్రి ని, ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి భూమారెడ్డి తండ్రి వాకిటి నర్సయ్య చింతలపల్లి ముత్తన్న, సాతారం గ్రామానికి చెందిన పాటుకూరి మోహన్ రెడ్డి తల్లి పాటుకూరి చిన్నమ్మలు ఇటీవల మరణించగా, గురువా రం మృతుల స్వగృహంలో ఆయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ నాయకులు పూండ్ర శ్రీనివాసరెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, వాకిటి భూమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నరసయ్య, మరి పెల్లి మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## మేయర్ దంపతులను కలిసిన యూనియన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర మున్సిపల్ యూనియన్ 4వ మహాసభల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రవిచంద్రన్,ప్రధాన కార్యదర్శులు యేసురత్నం, జైపాల్ రెడ్డి, ఏఐటీయూసీ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, రాములు, శ్రీనివాసులు, హరినాథ్, యాదయ్య, ఇతర ముఖ్యసభ్యులు పాల్గొన్నారు.



## అల్వాల్ సర్కిల్ పరిధిలోని భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు

### చోద్యం చూస్తున్న అధికారులు

**అల్వాల్, జనవరి 16( నినాదం న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలు ఆరోపణలు వస్తున్నాయి. పేదలు చిన్నపాటి నిర్మాణం చేసుకుంటే వారిపై ప్రతాపం చూపే అధికారులు ఇలాంటి భారీ నిర్మాణాలు వారికి కనిపించట్లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్న అల్వాల్ వాసులుఉన్నతాధికారులు స్పందించి క్రమ నిర్మాణాల వాటిపైన తీసుకోవాలంటున్న కాలనీవాసులు



## జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

### పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్):** కేంద్ర మాజీ మంత్రి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్మారక కేంద్రం స్మృతి స్థల్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరై నివాళులర్పించారు.

## సేవాలాల్ ఉత్సవాల కార్యక్రమ చర్చలో పాల్గొనండి

### బంజారా సోదరులకు పిలుపునిచ్చిన నాయకులు



**కొడంగల్ నినాదం:** కొడంగల్‌లో నిర్మించే బంజారా భవన్ అభివృద్ధి,సేవాలాల్ ఉత్సవాల కార్యక్రమంపై శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు బంజారా నాయ కులు తెలిపారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గిరిజన సోదరులు,అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, సేవాలాల్ మహారాజ్ ఉత్సవకమిటీ మాజీ అధ్యక్షుడు దేశ్యానా యక్ మోతీలాల్, సుభాష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి

### -శంకర్ నాయక్ కౌన్సిలర్



**కొడంగల్ నినాదం):** రాష్ట్ర దేశ రాజకీయాల్లో స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి మచ్చలేని వ్యక్తిగా ఎదిగి ప్రజాసేవలు చేశారని కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జైపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి సేవలను కొనియాడారు.రాజకీయంలో ఆయన చాతుర్యాన్ని, ప్రతిభాపాటవాలను కొనియాడారు. పాలమూరు గళాన్ని పార్లమెంట్ లో వినిపించిన అత్యుత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డినిఅని స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు కౌన్సిలర్ శంకర్ నాయక్ రెడ్య నాయక్ దత్తు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ శంకర్ నాయక్ దేశ్య నాయక్ ఏఎంసి డైరెక్టర్ శేవ్య నాయక్ సుభాష్ నాయుడు సేవాలాల్ బంజారా కొడంగల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**మల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్):** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్లాపూర్ మండల కేంద్రం లో చోటు చేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రానికి చెందిన శారదామందిర్ రాజప్పన్ రాజేష్ గత కొంత కాలంగా మల్లాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ కొత్త దాంరాజ్ పల్లి కేరళ హై స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తూ ఉన్నాడని. మృతుడికి 12 సంవత్సరాల క్రితం వివాహం అయిందని పిల్లలు పుట్టలేదని భార్య గొడవ పెట్టి విడిచిపెట్టి వెళ్లిపోయిందని తన జీవితంపై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం సమయం లో తన నివాసంలో ఉంటున్న ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. ఆచూకీ కోసం వెతకగా గురువారం ఎస్టి గురుకుల మినీ పాఠశాల వెనుక వైపు దుబ్బగట్టు ఏరియాలో మోతుకు చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడని ఎస్సై రాజు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యలు అనిల్ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజు తెలిపారు

## నిజాలను నిర్భయంగా ప్రచురించడం నినాదం ప్రత్యేకత

### కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్




**కుత్బుల్లాపూర్, జనవరి 16 (నినాదం న్యూస్)** సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిజాలను నిర్భయంగా ప్రచురించడం నినాదం పత్రిక ప్రత్యేకత అని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ తెలిపారు. నినాదం దినపత్రిక కాలమానిని 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నిజాంపేట్ మున్సిపల్ హిల్ కౌంటీ లోని ఆయన నివాసం వద్ద పార్టీ ముఖ్య నేతలు అభిమానులతో కలిసి నినాదం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సమస్యలు ఎక్కడ ఉంటాయో నినాదం పత్రిక రిపోర్టర్లు అక్కడ ఉంటారని పేర్కొన్నారు. నిజాలను నిర్భయంగా ప్రచురించడంలో పెద్ద పత్రికలతో సమానంగా పోటీ పడుతూ నాణ్యమైన వార్తలను అందించడం నినాదం ప్రత్యేకత సంతరించుకున్నద న్నారు. పోటీ ప్రపంచంలో వార్తా సేకరణలో నినాదం పత్రిక యాజమాన్యం, సిబ్బంది, రిపోర్టర్లు అన్ని సమయాలు అప్రమత్తంగా ఉండి నిజమైన వార్తలను సేకరించి నిజాయితీగా ప్రచురిస్తారని ఈ సందర్భంగా వీరేష్ ముదిరాజ్ వివరించారు. నినాదం దినపత్రిక మరింత అభివృద్ధిని సాధించి నేటి పెద్ద పత్రికల సరసన నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నినాదం దినపత్రిక తమ అస్తిత్వాన్ని మరింత పటిష్టంగా నిలబెట్టుకొనుటకు యాజమాన్యం, సిబ్బంది, రిపోర్టర్లు మరింత అప్రమత్తంగా ఉండి నూతన వైవిధ్యంతో ప్రత్యేక వార్తా కథనాలను ప్రచురించాలని సూచించారు. పార్టీలకు, నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వార్తలు రాయకుండా సమదృష్టితో వాస్తవాలను మాత్రమే ప్రచురిస్తుండడం నినాదం పత్రిక ప్రాచుర్యానికి ప్రధాన కారణంగా ఆయన వివరించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించి ఉన్నత స్థాయిలో పత్రిక నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సతీష్, అశోక్ కుమార్, యేసు రత్నం తదితర నాయకులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్





**మహేశ్వరం, జనవరి 16 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాకారంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని హైదరాబాద్ నక్లెస్ రోడ్డు పివిఎన్ఆర్ మార్గ్ స్ఫూర్తిస్థాన్ (ఎస్. జైపాల్ రెడ్డి మెమోరియల్ ప్లేస్) సీనియర్ నాయకులు సాయిరెడ్డి, అభిమానులు పెద్దలు నాయకులు తో కలిసి నివాళులర్పించారు. మాజీ రాష్ట్రపతి, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, గురువారం జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రానికి వివరించి, సఫలీకృతుడైన నాయకుడు జైపాల్ రెడ్డి. తెలంగాణ పల్లె నుంచి దిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి. రాజకీయాల్లో నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా నిర్వహించిన అన్ని పదవులకు వన్నెతెచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఆప్రాంతానికి నీరివ్వాలని మొట్టమొదట తలచిన నేత. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఆయనే పునాదులు వేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఆయన పేరును ఖరారు చేస్తూ ఇటీవల మంత్రివర్గం తీర్మానించింది. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాదు మెట్రో రైలు మంజూరైంది. ఆయన ఆశయాలు, ఆకాంక్షల సాధనకు ప్రతిఒక్కరు పాటు ప డాలి" అని భారత్ గోర్ బంజారా సేవ సమితి చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పి. జోజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్య, శివకుమార్, కోట్ల శ్రీనివాసులు, అభిమానులు పెద్దలు నాయకులు కార్యకర్తలు పోలీసు అధికారులు ట్రాఫిక్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నా

### బోర్డుకు తెలియజేసిన రోహిత్ శర్మ



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండియాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేకపోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి. విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యులను ఎక్కువ రోజులు అనుమతించకూడదని, యో యో టెస్ట్‌ను మళ్లీ నిర్వహించాలని గంభీర్.. బీసీసీఐని కోరినట్లు.. అందుకు బోర్డు అంగీకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు రోహిత్ శర్మ.. ఫ్యూచర్ కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐకి సూచించినట్లు సమాచారం.

## గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో అల్కరాజ్ జోరు

### మూడో రౌండ్‌కు దూసుకెళ్లిన అల్కరాజ్



ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ జోరు కొనసాగుతోంది. టైటిల్ ఫేవరేట్లలో ఒకడైన అల్కరాజ్ మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన సెకండ్ రౌండ్‌లో అల్కరాజ్ 6-0, 6-1, 6-4 తేడాతో జపాన్ ప్లేయర్ నిషియోకాను ఓడించాడు. అల్కరాజ్ ఆధిపత్యం ముందు నిషియోకా తేలిపోయాడు. మూడో సెట్‌లో కాస్త పోటీ ఇచ్చినా.. అల్కరాజ్ జోరు ముందు నిలవలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ 14 ఏస్‌లు, 36 విన్నర్లు కొట్టాడు. మరో హాట్ ఫేవరేట్ ప్లేయర్, సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ కూడా మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. ఏడో సీడ్ జకోవిచ్ మరోసారి ఓ సెట్‌ను కోల్పోయినా తర్వాతి సెట్లలో విజయం సాధించి ముందంజ వేసాడు. బుధవారమే జరిగిన రెండో రౌండ్‌లో జకోవిచ్ 6-1, 6-7(4), 6-3, 6-2 తేడాతో జైమీ ఫారియా(పోర్చుగల్)పై విజయం సాధించాడు. పదునైన సర్వీసులు చేసిన జకోవిచ్.. ఈ మ్యాచ్‌లో 14 ఏస్‌లతో పాటు 33 విన్నర్లు కొట్టాడు. ప్రత్యర్థి 6 డబుల్ ఫాల్ట్‌లు, 52 అనవసర తప్పిదాలు చేయడం జకోవిచ్‌కు కలిసొచ్చింది. కెరీర్‌లో జకోవిచ్‌కు ఇది 430వ మ్యాచ్. దాంతో అత్యధిక గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా అతను చరిత్ర సృష్టించాడు

నినాదం స్పోర్ట్స్

### టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా

## సితాన్షు కోటక్!?

### టీమిండియా వరుస వైఫల్యాలపై బీసీసీఐ మార్పులు?



టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా దేశవాళీ దిగ్గజం, భారత్-ఏ హెడ్ కోచ్ సితాన్షు కోటక్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. బ్యాటింగ్‌కు స్పెషలిస్ట్ కోచ్‌ను నియమిస్తేనే టీమిండియా వరుస వైఫల్యాలకు బ్రేక్ పడుతుందనే ఆలోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. దేశవాళీ క్రికెట్ దిగ్గజమైన సితాన్షు కోటక్ పేరును ఖరారు చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియాపేర్కొంది. సితాన్షు కోటక్ గతంలో టీమిండియాకు తాత్కలిక హెడ్ కోచ్‌గా వ్యవహరించారు.

## ట్రోఫీ జట్టులో స్థానానికి ఎదురుచూపు



ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ ప్రారంభానికి కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉంది. దేశవాళీ వేదికగా జరిగిన విజయ్ హజారే టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన కొందరు ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్థానం కోసం కన్నేశారు. వారిలో కర్ణాటకకు చెందిన యువ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ ఒకడిగా నిలిచాడు. ఈ విజయ్ హజారే టోర్నీలో దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శనను కొనసాగించాడు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ తర్వాత, పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరి క్వార్టర్ ఫైనల్, సెమీ-ఫైనల్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌ల్లో అద్భుత బ్యాటింగ్‌ను కనబరుస్తూ కర్ణాటక జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించడంలో కీలక పాత్ర పోషించాడు. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా దేవదత్ పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరాడు. ఈ క్రమంలో వడోదరతో జరిగిన కీలక మ్యాచ్‌లో రంగంలోకి దిగిన పడిక్కల్ 102 పరుగులతో మెరిశాడు. సెమీఫైనల్ మ్యాచ్ లోనూ బ్యాటింగ్ ప్రారంభించిన పడిక్కల్ 86 పరుగులు చేశాడు. ఈ అద్భుత బ్యాటింగ్‌తో కర్ణాటక జట్టును ఫైనల్‌కు చేర్చడంలో యువ బ్యాట్స్‌మెన్ సక్సెస్ అయ్యాడు. దేవదత్ పడిక్కల్ వన్డే ఫార్మాట్‌లో అదరగొట్టే బ్యాట్స్‌మెన్ అని చెబుతుంటారు. లిస్ట్-ఎ క్రికెట్‌లో ఈ యువ బ్యాటర్ సాధించిన పరుగులే ఇందుకు నిదర్శనం. 2019లో లిస్ట్-ఎ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటివరకు 31 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ క్రమంలో అతను 9 సెంచరీలు, 12 అర్థ సెంచరీలు చేశాడు. అంటే పడిక్కల్ 31 ఇన్నింగ్స్‌ల్లో 21 సార్లు 50+ స్కోర్లు నమోదు చేశాడు. అలాగే, 82.52 సగటుతో పరుగులు చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటివరకు 2063 పరుగులు సాధించాడు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**వెల్గటూర్,జనవరి16 (నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. వెల్గటూర్ పట్టణ ప్రజల చిర కాల వాంఛ అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం.. దీక్షాపరులు, గ్రామస్థులు, నాయకుల కోరిక మేరకు వెల్గటూర్ పెద్దవాగు సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం మెగా కంపెనీ వారి సహాయంతో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపించారు.దీనిలో భాగంగా గురువారం పెద్ద వాగు సమీపంలో ఆలయ నిర్మాణం కోసం స్థానిక ప్రజల సమక్షంలో భూమి పూజ చేసారు.అందరి సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కానీ భూముల పరిశీలన



**జమ్మికుంట, జనవరి 16 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని సైదాబాద్ , విలాసాగర్ గ్రామ పరిధిలో గురువారం వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయం తో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించడం జారుతున్నదని మండల వ్యవ సాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు, గురువారం క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగు కు యోగ్యం కాని భూములను 21 నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగుతుందని తెలిపారు. మడిపల్లి, బిజిగిరిషరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో శుక్రవారం క్షేత్ర పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నదిమ్ తోపాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

- రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్



**కరీంనగర్, జనవరి (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు ని కలిసిన టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ తోపాటు కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు .దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు రాష్ట్ర టీఎన్జీవోల సంఘం సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు, శ్రీకాంత్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ , కరీంనగర్ జిల్లా నాయకులు మన్విత్ సింగ్, మహేశ్ పాల్గొన్నారు .రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బకాయిలు రాక పెన్షనర్లు మధ్యతరగతి చిరు ఉద్యోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని రావలసిన డిఎలు , పిఆర్సి ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ కు సంబంధించిన తదితర విషయాలను వారికి తెలియజేశారు. చర్చించిన విషయాలపైన సానుకూలంగా స్పందిస్తూ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి ప్రత్యేకంగా తీసుకొనివెళ్ళి చర్చిస్తానని రావలసిన పెండింగ్ బకాయిలను ఇప్పించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు .

## జూబ్లీహిల్స్‌లో ట్రస్మా రాష్ట్ర కార్యాలయం ప్రారంభం



**కరీంనగర్, జనవరి 16(నినాదం న్యూస్ ):** హైదరాబాద్, తెలంగాణ: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ట్రస్మా కొత్త కార్యాలయాన్ని ప్లాట్ నం. 729, రోడ్ నం. 36, సిబిఐ కాలనీ, జూబ్లీహిల్స్, లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివ రాత్రి యాదగిరి నాయకత్వంలో నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్. పరంజ్యోతి, నిషా వైస్ ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా గౌరవ అధ్యక్షులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా కేరియర్ కన్సల్ట్ సంస్థల మధ్య కీలకమైన మొమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ఏంఓయు సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం కింద విద్యార్థుల కోసం విస్తృతమైన కేరియర్ గైడెన్స్ కార్యక్రమాలు అందించడానికి ముందడుగు వేయబడింది. అందులో భాగంగా: విద్యార్థుల ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ( అంచనా వేయడం.సైకోమెట్రిక్ టెస్ట్స్ ద్వారా వ్యక్తిగత నైపుణ్యాలను గుర్తించడం.విద్యార్థుల ప్రత్యేకతను ఆధారంగా చేసుకుని కస్టమైజ్డ్ కేరియర్ గైడెన్స్ అందించడం.విద్యార్థులను వారి సామర్థ్యాలకు అనుగుణంగా సరైన వృత్తుల్లో స్థాపించడం.విదేశాల్లో చదువుకోవడానికి విద్యార్థులకు సహకారం అందించడం. వంటి కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధి కేరియర్ సిద్ధతపై దృష్టి సారించి, దేశ అభివృద్ధి కోసం సరికొత్త మార్గాలను నిర్మించడంలో ముఖ్యమైన అడుగుగా ప్రశంసించ బడిందని తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్నరెడ్డి

- శుభాకాంక్షలు తెలిపిన మహిళ అధ్యక్షురాలు కోడం రజిత -శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి 16, (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రామడుగు మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన కర్ర సత్యప్రసన్న రెడ్డి రెండోసారి నియామకం అయినట్లు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు ప్రకటన లో పేర్కొన్నారు.. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా రెండవసారి నియామకం అయిన కర్ర సత్య ప్రసన్నరెడ్డి కి ఇల్లందకుంట మండల మహిళ అధ్యక్షురాలు కోడం రజిత - శ్రీనివాస్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కోడం రజిత - శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి గతంలో ఎంపీటీసీ గా, తాజా మాజీ సర్పంచ్ గా 2022లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు... ఈ రెండు సంవత్సరాల కాల వ్యవధిలో మహిళ సభ్యుల సభ్యత్వాలను పెంపొందించడంతోపాటు గత ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో తన వంతు కృషిని చేస్తూ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులను సమన్వయపరుస్తూ పార్టీ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తోడ్పడుతున్నందుకు పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని మరోసారి సత్యప్రసన్న రెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావుకు ఇల్లందకుంట మండల మహిళ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..

# ప్రజా పాలన చూసి ఓర్వలేక విష ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్

- సీఎం రేవంత్ రెడ్డి పై అసత్యాలు ప్రచారం చేస్తున్న హరీష్ రావు, కేటీఆర్, కౌశిక్ రెడ్డి
- 2013 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డిపై నమోదైన 28 క్రిమినల్ కేసులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం
- బిఆర్ఎస్ దొంగల ముఠా అసత్య ప్రచారంపై..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 16(నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు లేదని, అసత్యాలు ప్రచారం చేస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు నమోదు అయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా చేస్తున్న విషప్రచారాలను, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విఆర్ఎస్ దొంగల ముఠా నాయకులైన హరీష్ రావు కేటీ రామారావు కౌశిక్ రెడ్డిలు మీడియాలో తప్పు దోవ పట్టిస్తున్న అంశాలపై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధారాలతో యుక్తంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2013 నుంచి కౌశిక్ రెడ్డి మీద కేసుల పరంపర కొనసాగుతుందని ఆరోపించారు. 2013లో చంపుతానని బెదిరించిన ఘటనలో ఐపిసి506 కేసు, 2017లో ఐపిసి 507 కేసు, 506, 507, 447, వరంగల్ సుబేదారిలో లో 447, 427, వీనవంకలో ఐపిసి 504, 188, 174, ప్రభుత్వ ఉద్యోగి విధులను ఆటంకపరచడం చంపుతానే బెదిరించడం ఐపిసి351, 223, ఇలా17 కేసులు కేసీఆర్ ప్రభుత్వంలోనే నమోదు అయ్యాయని విమర్శించారు. దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు సిగ్గు లేకుండా సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. 2014 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏవిధంగా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. అసత్యాలను ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠాను ప్రజలు అడుగడుగునా నిలదీయాలని కోరారు. మీడియాను, ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారానికి దిగిందని ఆరోపించారు. నేటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా బాగోతం బట్ట బయలు అయిందన్నారు. 2013 నుంచి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు ఎవరు బాధ్యత వహిస్తారో, ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఏం సమాధానం చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి సచిలుడని, నిజాయితీపరుడని అసలు పదేళ్లలో జరిగిన నేరాలకు, నమోదైన కేసులకు ఎలాంటి సంబంధం లేదని క్లీన్ చిట్ ఇస్తున్న దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు నిస్సిగ్గుగా మాట్లాడటంపై దుయ్యబట్టారు. గత ఏడాది కాలంలో ప్రజా పాలన దెబ్బకు బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని 65 లక్షల సభ్యత్వం కాస్త 20 లక్షలకు దిగజారిందని, బిఆర్ఎస్ దొంగల ముఠా ఇప్పటికైనా కళ్ళు తెరచి గ్రహించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి 40 లక్షల మంది ఎవరి దారి వాళ్లు చూసుకున్నారని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ఊహించడం హాస్యాస్పదమన్నారు. మొన్న కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుపై కౌశిక్ రెడ్డి దాడికి యత్నించాడని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ముందుగా, కౌశిక్ రెడ్డి చేయి పెట్టి నెట్టేసిన వీడియోను ప్లే చేసి చూపించారు. 40వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, మచ్చ లేనటువంటి, నిఖార్సయిన నేతను పట్టుకొని, మంత్రి శ్రీధర్ బాబు, నన్ను బెదిరించాడని ప్రెస్ మీట్ లో కౌశిక్ రెడ్డి ఆరోపించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. దౌర్జన్యానికి దిగిన, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, నీవు జూలుం చేయొద్దని, ఎమ్మెల్యే గా నీకు పద్ధతి కాదని వారిస్తే, మంత్రి శ్రీధర్ బాబు, తనను బెదిరించారని ఆరోపణలు చేయడం హాస్యాస్ప దమన్నారు. ఇవన్నీ నేరపూరితమైనటువంటి చరిత్ర కలిగిన కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తన మీద నమోదైన కేసులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టించిందని ఆరోపించడం, మరోవైపు కౌశిక్ రెడ్డికి మద్దతుగా దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు, కేటీఆర్ మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, వాడె వెంకట్ రెడ్డి,శ్రవణ్ నాయక్, కోరివి అరుణ్ కుమార్,తాజుద్దీన్,అర్ష మల్లేశం, భూమాగౌడ్, గంట శ్రీనివాస్,తమ్మిడి ఎజ్రా,మెరాజ్,అశ్రఫ్, మాసూమ్,నదీమ్, కీర్తి కుమార్,భారీ, జీడీ రమేష్,ఆంజనేయులు,అబ్దుల్ రహేమాన్,ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

- అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా రవి శంకర్.. దళిత బంధులో కమీషన్ తీసుకుంది నిజం కాదా..?
- జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్




**కరీంనగర్, జనవరి 16(నినాదం న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పత్రికా విలేఖరుల సమావేశంలో సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.గడిచిన ఏడాది కాలంలోనే చొప్పదండి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం ను చూసి ఊర్వలేక సుంకర రవిశంకర్ ఆరోపణలు చేస్తున్నాడు... గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లకి వైస్ చైర్మన్ లకి ఎంపీటీసీ జడ్పిటిసి టికెట్ లకి డబ్బులు వసూలు చేసిన సుంకే రవిశంకర్ తనకు తాను పతివ్రత లాగా మాట్లాడుతున్నాడు.ప్రతి పనికి కమిషన్ వసూలు చేయడం కోసం సొంత ఇంట్లోనే పై మకాం పెట్టిన మాట నిజం కాదా...ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపుగా 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా కొత్తపెల్లి నుండి గంగాధర వారకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 36 కోట్లు, ఆర్నకొండ నుండి గోపాలరావుపేట మీదుగా మల్యాల వరకు డబ్బులు రోడ్డు నిర్మాణానికి, గతంలో రవిశంకర్ వదిలేసిన రామడుగు బ్రిడ్జి రాత్రికి రాత్రి రైతులతో మాట్లాడి భూ పరిహారం ఇప్పించి 46 గ్రామాలకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి పునాదులు వేసింది మేడిపల్లి సత్యం కాగా, అదేవిధంగా కొండగట్టులో 100 గదుల ధర్మ సత్రం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి కొండగట్టు అభివృద్ధి చేస్తా ఉంటే రవిశంకర్ కళ్ళు మూసుకుపోయాయని ప్రశ్నించారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫాంలు అమ్ముకోవడం కోసం మాత్రమే రవిశంకర్ తెర మీదికి రావడం జరిగింది.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ అది చూసి ఓర్చుకోలేని మీరు ప్రేలాపాలను పేలుతున్నారు తప్ప ఇక్కడ మీరు చేసేదేం లేదన్నారు.ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, నాయకులు రాచమల్ల రవి, గుర్రం నర్సా గౌడ్, పురం రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల వేగవంతం, పారిశుధ్యంపై అధికారులకు ఆదేశాలు జారీ



**కరీంనగర్, జనవరి 16(నినాదం న్యూస్ ):** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు ఉదయం 20 వ డివిజన్ లో కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ పర్యటించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కార్పోరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి ఆరెపల్లిలో కాలనీలలో పాదయాత్ర చేశారు. స్థానికంగా కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం డివిజన్ లోని పారిశుధ్యం పనులను కూడ తనిఖీ చేసి పరిశీలించారు. అభివృద్ధి పనుల వేగవంతం, డివిజన్ పరిశుభ్రత పై అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... 20 వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రపోజల్ ఉన్న వాటికి ఎస్టిమేట్ చేసి సమర్పించా లన్నారు. మరో వైపు ఆరెపల్లిలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా ఎస్సైలు, జవానులు చర్యలు తీస్కోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డివిజన్ లలోని ఓపెన్ డ్రైనేజీల్లో సిల్టును తొలగించాలన్నారు. డ్రైనేజీల వెంబటి ఉన్న కలుపు మొక్కలు, చెత్త చెదారం లేకుండ శుభ్రం చేయాలని కోరారు. డివిజన్ లో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయడంతో పాటు తడి పొడి చెత్త సెగ్రిగేషన్ తప్పకుండ చేసేలా అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. డివిజన్ రోడ్లను ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మీకులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, ఎస్సైలు జవానులు తదితరులు పాల్గొన్నారు.


## నినాదం ప్రతి అక్షరం ప్రజల పక్షం



**కోదాడ/అనంతగిరి ,జనవరి 16 (నినాదం న్యూస్):** నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నినాదం పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ నికార్సేన జర్నలిజంతో నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతున్న నినాదం పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి రిపోర్టులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జర్నలిస్టుల సమస్యలను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షులకు ఘన సన్మానం



**కోదాడ/అనంతగిరి, జనవరి 16 (నినాదం న్యూస్):** కోదాడ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నూతనంగా కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిచలం నరేష్ ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుండు సురేష్ మాట్లాడుతూ.... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై అనేక వార్త కథనాలను గతంలో ప్రచురించారని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు నెలలకొద్దీ జీతాలు పెండింగ్లో ఉన్నప్పుడు మేము పడుతున్న ఇబ్బందులను వార్తల రూపంలో ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని, వారి వార్త కథనాలతో అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. వారు కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నియమితులు కావడంతో సన్మానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్షులు దేగ హనుమంతు, గుండు సురేష్, శ్రీనివాసచారి, మట్టపల్లి వీరబాబు, నెమ్మాది ఉపేందర్, మీసాల వెంకన్న, కంటూ సురేష్ ,కోకల కిరణ్ ఉన్నారు.


## నిజాయితీ చాటుకున్న మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి



**చింతపల్లి, జనవరి 16( నినాదం న్యూస్) :** రోడ్డుపై దొరికిన బ్యాగు లో లభించిన బంగారం, నగదును బాధితులకు స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్సై భీమనమోని యాదయ్య చేతుల మీదుగా అందించిన మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదిగిరిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ తన కారులో హైదరాబాద్ వెళ్లుచుండగా వింజమూరు ఎక్స్ రోడ్ వద్ద ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ రోడ్ పై పడి ఉండడం డ్రైవర్ ఎండీ. చోటు గమనించి కారుని ఆపి బ్యాగ్ ని తీసి చూడగా అందులో 23000 వేల నగదు , సుమారు 5 గ్రాముల బంగారు వస్తువులు, సెల్ ఫోన్తో పాటు ఆధార్ కార్డు ఉండడంతో దాని ఆధారంగా అట్టి వస్తువులు రామావత్ రోజాకి చెందినవిగా గుర్తించి వెంటనే డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్రావు కు తెలియపరచగా అట్టి వస్తువులను రోజా కు స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య చేతుల మీదుగా ఇప్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భీమనమోని యాదయ్య మాజీ సర్పంచును అభినందించారు.

## ఈ నెలాఖరులోగా నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, జనవరి 16(నినాదం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మరో నాలుగు కొత్త పథకాలను ఈనెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు, ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు పూనుకున్నదని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందన్నారు. ఈసారి అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించడం జరుగుతుందని, రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు.

# యూరిక్ యాసిడ్‌తో ఇబ్బంది పడుతున్నారా?

### ఈ మూలికలతో చేసిన టీ తాగితే చిటికెలో ఉపశమనం



హై బ్లడ్ యూరిక్ యాసిడ్ లెవెల్స్ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో టాక్సిన్స్ స్థాయి కూడా పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ శరీరంలోని ప్యూరిన్స్ అనే పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. రక్తంలో అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలు ఉంటే అనతి కాలంలోనే మూత్రపిండాల సమస్యలను కలిగిస్తాయి. వాటి పనితీరును దెబ్బతీస్తుంది. కిడ్నీలో యూరిక్ యాసిడ్ చేరితే అవి సరిగ్గా పని చేయవు. చేతులు, కాళ్ల వాపులు, కాళ్ల నొప్పులు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి యూరిక్ యాసిడ్ స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి, గౌట్ సమస్యను నివారించడానికి సరైన ఆహార నియమాలు అనుసరించాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పసుపులో కర్క్యుమిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో పసుపు ఉపయోగపడుతుంది. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇది కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యూరిక్ యాసిడ్ రోగులు ప్రతిరోజూ ఉదయం కొద్దిగా పసుపు, చెరకు బెల్లం తింటే మంచిది. యూరిక్ యాసిడ్ నివారించడంలో అల్లం కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో అధికమే. ప్రతిరోజూ కనీసం రెండు కప్పుల అల్లం టీ తాగాలి. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంతోపాటు నొప్పిని కూడా తగ్గిస్తుంది. ధనియాలు కూడా యూరిక్ యాసిడ్ నిరోధించడానికి చాలా బాగా పనిచేస్తాయి. కాబట్టి ధనియాలు ఉడికించి తయారు చేసిన టీ తీసుకుంటే ఈ సమస్య తగ్గుముఖం పడుతుంది. ఈ గింజలు నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగినా ప్రయోజనం ఉంటుంది.



# డైట్ సోడాలతో ఆరోగ్యానికి ముప్పు



డైట్ సోడా తాగడం వల్ల స్ట్రోక్ రిస్క్ మూడు రెట్లు పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. డైట్ సోడాలో కేలరీలు లేదా చక్కెర ఉండదనే ప్రచారం అవాస్తవం అంటున్నారు. వాస్తవానికి ఇదొక కార్బొనేటేడ్ సిరప్ అంటున్నారు. కృత్రిమంగా, మిస్టరీ ఇన్ గ్రీడెంట్స్ తో తయారు చేసిందని నిపుణులు అంటున్నారు. క్యాలరీల వినియోగాన్ని నియంత్రించే శరీర సహజ సామర్థ్యాన్ని కృత్రిమ స్వీటెనర్లు దెబ్బతీస్తాయి. ప్రేవుల్లో బ్యాక్టీరియను మార్చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని ఏమార్చేస్తాయి. డైట్ సోడాలో ఉండే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లతో ఆకలి పెరిగి తీపి పదార్థాలను అధికంగా తీసుకునేలా ప్రేరేపిస్తాయి. దీంతో శరీర బరువు పెరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. డైట్ సోడాలకు ప్రత్యామ్నాయంగా మంచినీరు, హెర్బల్ టీలు, సహజమైన ఫ్లేవర్డ్ వాటర్ తీసుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరోవైపు డైట్ సోడాలతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు పొంచి ఉందని పరిశో ధకులు హెచ్చరిస్తున్నారు. రోజుకు ఒక్క డైట్ డ్రింక్ తాగడం వల్ల ప్రాణాంతక స్ట్రోక్ వచ్చే అవకాశాలు మూడు రెట్లు పెరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు డిమెన్షియా ముప్పు కూడా ఉన్నట్లు వెల్లడిం చారు. అయితే దీనిపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. డైట్ సోడాలు ఎక్కువగా తీసుకునే వారిలో ఊబకాయం, మధుమేహ ముప్పు, హృద్రోగ ముప్పు పెరిగే అవకాశం ఉందంటున్నారు. అంతేకాదు.. కిడ్నీ దెబ్బతినే అవకాశం కూడా పొంచివుందని చెప్పారు. ఎముకల బలహీనం, దంత సమస్యలు, జీర్ణ సమస్యలు కూడా వెంటాడే ప్రమాదం ఉంది.

# టొమాటో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

**సాధారణంగా అన్ని ఇళ్లలోని వంట గదుల్లో ఉపయోగించే కూరగాయలలో టొమాటో ఒకటి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, విటమిన్-కె పుష్కలంగా ఉంటాయి. టొమాటో అన్ని రకాల వంటలకు ప్రత్యేక రుచిని అందించడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉండే వివిధ పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటుకు గురయ్యే వారు కూడా ఎలాంటి భయం లేకుండా ఈ కూరగాయలను తీసుకోవచ్చు. టొమాటోలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు పెరగదు. ఈ కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను గురించి ఇక్కడ తెలుసుకోండి..**



**చర్మానికి మేలు చేసే టమాట...**
మనం రోజూ తీసుకునే ఆహారంలో టమోటా చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. టమోటాలు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇంతులో తక్కువ క్యాలరీలు, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీర ఆరోగ్యానికి ఇది మంచి ఆహారం అని నిపుణులు చెబుతున్నారు. టమాటాలను రెగ్యులర్‌గా తింటే వాటిలోని పీచు పదార్థం ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. తద్వారా ఆరోగ్యానికి హాని కలిగించే చిరుతిళ్లు తినడానికి అవకాశం ఉండదు.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది...**
టమాటాలో లైకోపీన్, పొటాషియం, విటమిన్ సి బిపిని నియంత్రించడంలో ఉంచుతుంది. ధమనుల పనితీరును మెరుగు పరచడంలో కూడా ఉపయోగ పడతాయి. ఇందులోని లైకోపీన్ కొన్ని రకాల క్యాన్సర్‌లను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. టమాటాలో బీటా కెరోటిన్ కూడా ఉంటుంది. ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది. అలాగే టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. టమాటా చర్మాన్ని రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది. టమోటాలలోని పోషకాలు 'ఫ్రీ రాడికల్స్' తటస్థీకరించడం ద్వారా, సెల్యులార్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆరోగ్యానికి మంచిది కదా అని మరీ ఎక్కువగా తీసుకోకుండా తటస్థంగా తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# అరటిపువ్వు వడ



**కావలసిన పదార్థాలు**
అరటి పువ్వు: ఒక కప్పు, శనగపప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంటపాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం.

## అవని

## ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని ఎక్కువగా పెంచుతుంది?

ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయం ఉన్నవారి సంఖ్య వేగంగా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇది వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి వస్తుంది. కోవిడ్ మహమ్మారి నుండి ఈ తీవ్రమైన వ్యాధి పిల్లలను చాలా ప్రభావితం చేసింది. అందువల్ల పిల్లలు, యువత దీని నుండి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది. ఊబకాయం కారణంగా మానవ రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అదే సమయంలో అవయవ వైఫల్యం సమస్య కూడా పెరుగుతుంది. మనం ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని పెంచుతుందో తెలుసుకుందాం.



**ఊబకాయం అంటే ఏమిటి?...**
స్థూలకాయం సాధారణంగా శరీరంలో చాలా కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. పెద్దవారిలో ఊబకాయానికి 30 లేదా అంతకంటే ఎక్కువ సాధారణ ప్రమాణం. ఊబకాయం తీవ్రమైన వైద్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది. చికిత్సలో మీ ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, మానసిక ఆరోగ్య మార్పులు ఉంటాయి. కొవ్వు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ లాంటి క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ఊబకాయానికి అతి పెద్ద కారణం

**1. ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం...**
బాల్యంలో ఊబకాయం అనేక వ్యాధులకు కారణమవుతుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భారతీయ పిల్లల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారు ఎక్కువ ప్యాక్ చేసిన ఆహారాన్ని ఉపయోగిస్తారు. ఇలాంటి ఆహారం వల్ల లావుగా మారి వివిధ రకాల సమస్యలు వెంటాడుతాయి. పాశ్చాత్య దేశాల కంటే భారతదేశంలో పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో చక్కెర ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది పిల్లలలో స్థూలకాయానికి ప్రధాన కారణంగా మారుతోంది.

**2. జంక్ ఫుడ్స్...** ఈరోజుల్లో బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు జంక్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినిపిస్తున్నారని, దీంతో సమతుల ఆహారం తీసుకోలేక, పౌష్టికాహారం అందక వారిలో స్థూలకాయం పెరిగిపోతుందన్నారు. పిల్లల్లో స్థూలకాయం పెరగడం వల్ల వారి మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

ఊబకాయం నుండి పిల్లలను రక్షించాలంటే..
- ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్స్ తినడం మానుకోండి
- మీ ఆహారంలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌లను అందించండి.
- పచ్చి కూరగాయలు, తాజా పండ్లను తినిపించండి.
- పిల్లలకు ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినిపించండి.
- రోజులో వీలైనంత ఎక్కువ నీరు తాగడానికి ప్రోత్సహించండి

బాల్యంలో స్థూలకాయం చాలా రోగాలను కలిగిస్తుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఊబకాయం వల్ల పిల్లల్లో డిప్రెషన్ కూడా పెరుగుతుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

## మార్కెట్

## గురి పెడితే మటాషే.. ఏమిటీ హిండెన్‌బర్గ్..?

హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇది అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగందాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ గురించి కొన్ని విషయాలు మీకోసం..

**ఏమిటీ 'హిండెన్‌బర్గ్' సంస్థ?** అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కంపెనీల్లో జరిగే అవకతవకలు, మోసాలను గుర్తించడం, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించడం దీని పని. ఆర్థికరంగంలో ఉద్దేశపూర్వకంగా సృష్టించే కృత్రిమ విపత్తులను గుర్తించడమే తమ పని అని కంపెనీ వెబ్‌సైట్‌లో స్వయంగా వెల్లడించింది. అంతేకాదు ఈ కంపెనీ షార్ట్‌సెల్లింగ్‌లో కూడా పెట్టుబడులు పెడుతుంది.

**2017లో ఏర్పాటు...** 'హిండెన్‌బర్గ్' కంపెనీని 2017లో నాథన్ అండర్సన్ (38) ఏర్పాటు చేశారు. అమెరికాలోని కనెక్టికట్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత కొన్నేళ్లు ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేశాడు. తిరిగి అమెరికాకు వచ్చాక ఫ్యాక్ట్ సెట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో చేరాడు. కంపెనీల్లో జరిగే ఆర్థిక అవకతవకలను గుర్తించటంలో అండర్సన్‌కు మంచి పట్టు ఉంది. కార్పొరేట్ ప్రపంచంలో అతి పెద్ద కుంభకోణంగా చెప్పుకొనే బెర్నీ మడాఫ్ మోసపూరిత లావాదేవీల గుట్టును విప్పిన వారిలో ఒకరైన హరీ మార్కోపోలోస్‌తో కలిసి అండర్సన్ 'ప్లాటినం పార్ట్‌నర్స్' అనే సంస్థపై దర్యాప్తు కోసం కలిసి పనిచేశారు. ఇదే సమయంలో షార్ట్ సెల్లింగ్, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించడం, ఆర్థిక మోసాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. ఆ తర్వాతే హిండెన్‌బర్గ్ కంపెనీని ఏర్పాటు చేశాడు.

**హిండెన్‌బర్గ్ విశ్వసనీయత ఏమిటి?...** హిండెన్‌బర్గ్ ఏదైనా కంపెనీని లక్ష్యంగా చేసుకొంటే తొలుత ఆరు నుంచి రెండేండ్లకు పైగా ఆ కంపెనీకి సంబంధించిన పబ్లిక్ రికార్డులు, అంతర్గత కార్పొరేట్ పత్రాలను పరిశీలించి, కంపెనీ ప్రస్తుత, మాజీ ఉద్యోగుల ద్వారా సమాచారం సేకరిస్తుంది. ఆ తర్వాత హిండెన్‌బర్గ్‌తో కలిసి పనిచేసే బయటి బృందానికి వాటిని చేరవేస్తుంది. తర్వాత ఆ బృందం సదరు కంపెనీ షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకొంటాయి. ఇలా.. అక్రమాలకు పాల్పడుతున్నట్టు అనుమానం ఉన్న కంపెనీలో పరోక్షంగా షేర్లను కొనుగోలు చేసి.. అసలు వాస్తవాలను రాబట్టడం హిండెన్‌బర్గ్ విధానం. ఇలా 2017 నుంచి ఇప్పటివరకూ 16కు పైగా కంపెనీలను లక్ష్యంగా చేసుకొని ఆయా కంపెనీలు అవకతవకలకు పాల్పడ్డట్టు హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఇందులో 99 శాతం కేసుల్లో (అదానీ గ్రూప్‌పై అంశం కాకుండా) ఆరోపణలు నిజమని రుజువైంది.

# క్యూ3లో అదరగొట్టిన ఇన్ఫోసిస్..

## నికర లాభాల్లో 11.5-శాతం వృద్ధి..!




దేశీయ ఐటీ సర్వీసుల దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో అదరగొట్టింది. 2023-24తో పోలిస్తే 2024-25 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 11.46శాతం నికర లాభాలు పెంచుకున్నది. ఈ ఏడాది తృతీయ త్రైమాసికంలో రూ.6,806 కోట్ల కన్సాలిడెటేడ్ నికర లాభం గడించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.6,106 కోట్ల నికర లాభం మాత్రమే గడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై -సెప్టెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ.6,506కోట్ల నుంచి 4.6 శాతం పెంచుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 7.58 శాతం పెంచుకుని రూ.38,821 కోట్ల నుంచి రూ.41,764 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ గురువారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో రూ.40,986 కోట్లతో పోలిస్తే, రెవెన్యూలో 1.9శాతం మోస్తరు వృద్ధి సాధించింది. నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధిరేటును ఇన్ఫోసిస్ నమోదు చేసింది. క్లయింట్లకు దగ్గర కావడంపై కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ తెలిపారు. వైవిధ్యభరితమైన డిజిటల్ ఆఫరింగ్స్‌తో విజయం సాధించగలమని చెప్పడానికి తమ ఆర్థిక ఫలితాలే నిదర్శనం అని చెప్పారు. సీజనల్‌గా బలహీన వాతావరణంలోనూ నిర్వహణలోనూ, లాభాల్లోనూ వృద్ధి సాధించామన్నారు. జనరేటివ్ ఏఐతోపాటు ఏఐ సామర్థ్యం పెంచుకోవడంపై దృష్టి సారించామన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీలో కొత్తగా 5,591 మంది ఉద్యోగులు చేరారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379 మందికి చేరుకున్నది.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.

# హైదరాబాద్‌లో ఇండ్లకు తగ్గిన గిరాకీ



దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. ఇండ్ల ధరలు ఎక్కువగా ఉండటం వల్లే డిమాండ్ తగ్గిందని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ ప్రాప్ టైగర్ పేర్కొంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు 26 శాతం తగ్గి 1,06,038 యూనిట్లకు పడిపోయాయి. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు 1,43,482 యూనిట్లుగా ఉన్నాయని ప్రాప్ టైగర్ వెల్లడించింది. 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు మాత్రం ఆరుశాతం వృద్ధి చెందాయి. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ (నొయిడా, గ్రేటర్ నొయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్), ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ముంబై, నేవీ ముంబై, ఠాణె), పుణె పరిధిలో 2023లో 4,10,791 ఇండ్లు అమ్ముడైతే, 2024లో 4,36,992 యూనిట్లు అమ్ముడు పోయాయి. 'అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో పండుగల సీజన్ నేపథ్యంలో ఇండ్ల విక్రయాలు పెరుగుతాయని అంచనా వేశారం. పలు రీజియన్ల పరిధిలో ఇండ్ల అమ్మకాలతోపాటు కొత్త వెంచర్ల ప్రారంభం కూడా తగ్గుముఖం పట్టింది'అని ప్రాప్ టైగర్ డాట్ కామ్, హౌసింగ్ డాట్ కామ్ గ్రూప్ సీఈఓ ధృవ్ అగర్వాల్ తెలిపారు. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పలు అంతర్జాతీయ పరిణామాలు, ఆస్తులు ప్రత్యేకించి ఇండ్ల ధరలు పెరిగిపోవడంతో ఇటు డెవలపర్లు, అటు ఇండ్ల కొనుగోలుదారులు వేచి చూసే ధోరణి కనబరిచారు. నెమ్మదించిన ఆర్థిక వృద్ధిరేటు, ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గే సంకేతాలు లేకపోవడంతో ఇండ్ల కొనుగోలుదారులు ఆచితూచి స్పందిస్తున్నారు. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో మాత్రమే అధిక ఇండ్ల విక్రయాలు జరిగాయి. 2023తో పోలిస్తే 2024లో ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో ఇండ్ల విక్రయాలు 6528యూనిట్ల నుంచి 9808 యూనిట్లకు పెరిగాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలో 31 శాతం తగ్గి 48,553 యూనిట్ల నుంచి 33,617 యూనిట్లకు పరిమితం అయ్యాయి. పుణెలోనూ 31శాతం క్షీణత నమోదైంది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో 18,240 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులో 23 శాతం క్షీణతతో 13,236 యూనిట్లకు, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 36 శాతం తగ్గి 13,179 యూనిట్లకు చేరుకున్నాయి. చెన్నైలో ఐదు శాతం తగ్గి 4,073 ఇండ్ల విక్రయాలు నమోదైతే, అహ్మదాబాద్‌లో 34 శాతం పతనమై 15,310 యూనిట్ల నుంచి 10,170 యూనిట్లకు పరిమితం అయ్యాయి. ఇక కోల్‌కతాలో 4735 యూనిట్ల నుంచి 3715 యూనిట్లకు దిగి వచ్చాయి.

## నవోదయ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 16, (నినాదం న్యూస్):** జిల్లాలో ఈ నెల 18న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 18న ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాల, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రి పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## నూతన మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నూతనంగా ఎంపికైన మండల అధ్యక్షులకు భాజపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ గురువారం నియామక పత్రాలు అందజేశారు. చింతలమనేపల్లి మండల అధ్యక్షులుగా డోకే రామన్న, తీర్యాణి మండల అధ్యక్షులు గా సార రమేష్ గౌడ్ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎల్ములే మల్లయ్య ఎన్నిక కాగా వారికి భాజపా పార్టీ కండువా కప్పి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ దోని శ్రీశైలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2 పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేయాలి

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జనవరి16(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని,వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని,నీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశంలోనూ ఎక్కడ రాజీ పడొద్దని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిన్ డెంట్ డా.శ్రీధర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీలలో పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలి

- సర్వే పనులు రేపటి వరకు పూర్తి చేయాలి
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని జనవరి 16( నినాదం న్యూస్):** గ్రామపంచాయతీలలో ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితాను శనివారం రోజు ప్రదర్శించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.గురువారం ముత్తారం మండలములో విస్తృతంగా పర్యటించారు. మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా సర్వేలను పరిశీలించి గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ అన్ని గ్రామాలలో రేపటి వరకు పూర్తి కావాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు అర్హుల వివరాలను ప్రదర్శించాలన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని, కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం రామగిరి మండలంలోని బేగంపేటలోని పి. హెచ్. సి. కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట మండల ఇంచార్జీ డి.సి.ఓ.శ్రీ మాల, ముత్తారం తాహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, ఎంపీ ఓ గోవర్ధన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



**ధర్మారం జనవరి 16 (నినాదం న్యూస్):** బుధవారం రోజు రాత్రి 10.00 గంటల ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన నేరువాట్ల సంజయ్( 23) తన సొంత పనిమీద ధర్మారం వెళ్లి , తిరిగి తన బైక్ పైన గ్రామానికి వస్తుండగా కటికెనపల్లి గ్రామా శివారుకి వచ్చే సరికి సంజయ్ తను నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డు పైన పడడంతో అతడి తల కి రక్త గాయాలు అయి అక్కడికక్కడే మరణించా డు, అని సంజయ్ తండ్రి అయిన నేరువాట్ల రాజయ్య దరఖాస్తు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు దొంగిలించిన దొంగలు అరెస్ట్

**పెద్దపల్లి రూరల్ జనవరి 16 (నినాదం న్యూస్):** ఎలిగేడు మండలం నారాయణ పల్లి గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి మాధవరెడ్డి అను అతను 2 సం.రాల క్రితం తన భార్యతో విడాకులు కాగా ఇంటి వద్ద ఒక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగుతుండగా మద్యం దుకాణం వద్ద అతనితోపాటు మద్యం త్రాగే గంధం రవి, మడిగే అనిల్ సాయి, గ్యాజంగి లక్ష్మణ్ అను వారితో పరిచయం ఏర్పడింది. రోజువారి సంపాదన మద్యానికి జల్సాలకు సరిపోవడం లేదని నలుగురు కలిసి ఏదైనా దొంగతనం చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అనుకున్నారు. అంతలోనే నారాయణ పల్లి గ్రామంలోని అట్టపెల్లి లక్ష్మి వ 70 సం,రాల వృద్ధురాలు తన ఇంటి వద్ద ఒక్కతే ఉంటున్న విషయం గమనించారు. లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు దొంగిలించి, వచ్చిన డబ్బుతో మద్యం త్రాగి జల్సాలు చేయవచ్చని వారితో చెప్పగా లక్ష్మీ ఇంట్లో ఒక్కతే పడుకోవడం గమనించి అక్కడ ఉన్నటువంటి మిగతా ఇద్దరు మడిగే అనిల్ సాయి, గ్యాజంగి లక్ష్మణ్,కలిసి మద్యం త్రాగి దాన్ని దొంగలించి తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులను తల 20000 పంచుకొని మిగతా 20 వేలను మద్యం సేవించేందుకు దాచుకున్నారు .సిఐ నేతృత్వంలో జూలపల్లి పోలీస్ వారు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు.


# సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సరఫరా

- ఇసుక అధిక ధరకు విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్
- పెద్దపల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లతోనే ఇసుక సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు
- ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జనవరి16(నినాదం న్యూస్):** నేటి నుంచి సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుక వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గురువారం నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల,గట్టెపల్లి,ముత్తారం లోని ముత్తారం,అడవి శ్రీ రాంపూర్,మంథని లోని విలోచవరం,అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని తెలిపారు.ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని,ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని,ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని,సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా,రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని సూచించారు.ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని,డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని,వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు.ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో రూ.1400, సుల్తానాబాద్ లో రూ.1000, జూలపల్లిలో రూ.1700,ఓదెల లో రూ.1150,శ్రీరాంపూర్ లో రూ.1100,పాలకుర్తిలో రూ. 2500,అంతర్గాం లో రూ.1000, రామగుండంలో రూ.2600,మంథని లో రూ.1500,ధర్మారంలో రూ.2300, కమాన్ పూర్ రూ.2200,రామగిరి లో రూ.2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధరకంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318,08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని,మొదటి సారి 25 వేలు,రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు,టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు,ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న రఘునాథ్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి16 (నినాదం న్యూస్):** నియోజకవర్గ అభివృద్ధి తో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి ఆరోపించారు. గురువారం మంచిర్యాల డిసిపి భాస్కర్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాలలో ఎక్కడ గొడవ జరిగినా ఎమ్మెల్యే కు అంటకట్టడం విపక్షాల కు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. మిట్టపల్లి జయరామ్ రావుపై దాడి ఘటనను ఎమ్మెల్యేపై రుద్దేందుకు వారు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగత గొడవలు, భూతగాదాలను ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతున్నాయని అభియోగించడం శోచనీయమని అన్నారు.జయరామ్ పై దాడికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఉదయం దాడి జరిగితే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ, టిఆర్ఎస్ రెండు విపక్షాలు సంయుక్తంగా కుట్ర పన్నాయని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాట పడిన రఘునాథ్ రావుకు టికెట్ రాకపోవడంతో మతిభ్రమించి ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు.

## కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు





- ఎలాంటి అవినీతికి తావు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలి
- గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి నిర్లక్ష్యం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్, జనవరి 16 (నినాదం న్యూస్):** అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించ కపోతే చర్యలు తప్పవు పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు హెచ్చరించారు.సు ల్తానాబాద్ మున్సిపాలిటీ లోని పూసల 13 వార్డ్ లో ప్యాకేజీ 8 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి 38 ల క్షల రూపాయల అంచనాతో నిర్మించబోయే నాలు గు సీసీ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని రంగాల్లో సుల్తానాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కా ర్యాచరణ అమలు చేస్తున్నట్టు చెప్పారు.ఇప్పటికే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్ల తో రోడ్లు,డ్రైనేజీల తదితర అభివృద్ధి పనులు చే పట్టినట్టు చెప్పారు.అవినీతికి తావు లేకుండా నా ణ్యతతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. మరో ఆరు మాసాల్లో ఈ పనులు పూర్తవుతాయ ని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి పా లకులు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పట్ల సవ తి తల్లి ప్రేమ చూపారని చెప్పారు.అలాగే ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన కో రారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ పను లు ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో పట్టణ రూపురేఖలను మార్చే అనేక అభివృద్ధి పనులను చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నేత లు సాయిరి మహేందర్,దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, ఆరెపల్లి రాజేందర్, కుమార్ కిషోర్,వేగోళం శంకర్ గౌడ్,అమిరిశెట్టి రా జలింగు తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- రూ.10 లక్షలు మంజూరు చేస్తా
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
- నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**పెద్దపల్లి రూరల్,జనవరి16(నినాదం న్యూస్):** పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ.లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గ చైర్మన్ బొద్దుపల్లి సదయ్య,ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య,ఇట్యాల సతీష్, తాల్లపల్లి రాజమౌళి,గాజుల సురేష్, ముదుసు శ్రీనివాస్,ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి లక్ష్మీ నరసింహ చార్యులను,దేవాదాయ ఇన్స్పెక్టర్ సుజాత,కార్యనిర్వాహక అధికారి ముద్దసాని శంకర్ గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావు పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ.లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు.ఆలయ ఆవరణలో పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఎమ్మెల్యే విజయరమణ రావు ను అభినందించారు. అందుగులపల్లి నుండి దేవునిపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు అర్థాంతరంగా ఆగిన విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ఆలయ అభివృద్ధిలో తాను ముందుంటానని తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఈఓ శంకర్ ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి,అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్,బొక్కల సంతోష్,కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు ఎదెల్లి శంకర్,బొంకూరి అవినాష్,ఆరె సంతోష్,కలబోయిన మహేందర్,గుర్రాల రాజు,చీకటి లక్ష్మీనారాయణ, నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిలో ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్

**పెద్దపల్లి, జనవరి16 (నినాదం న్యూస్):** రామగిరి మండలం బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తూ, వైద్యా ధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఉదయం 11.45 గంటలకు బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.సిబ్బంది విధులకు గైర్హజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైర్హాజరు అవుతున్నట్లు గమనించిన కలెక్టర్ పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ స్టాఫ్ ఈ.ఉమా దేవి, హెల్త్ సూపర్వైజర్ కే.పుష్పవతి,ఎం.పీ.హెచ్.ఈ.ఓ ఏ. సీతా రామయ్య ను సస్పెండ్ చేసినట్లు, వైద్య అధికారి డాక్టర్ జె. ప్రదీప్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేత్రదాత అరిగెల లక్ష్మీనారాయణ చూపు సజీవం



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 16, నినాదం న్యూస్:** ఎనిమిదవ కాలనీలో నివాసముండే అరిగెల శ్రీనివాస్ ఓ సి పి 1 తండ్రి లక్ష్మీనారాయణ(90) ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందగా వారికి సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు అవగాహన కల్పించగా వారి కుటుంబ సభ్యులు పెద్ద మనసుతో సమాజ హితాన్ని కాంక్షించి వారి నేత్రాలను దానం చేయుటకు ముందుకు రావడం జరిగింది, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించి ఐ బ్యాంకుకు హైదరాబాద్ పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, సభ్యులు ప్రవీణ్ పాల్గొన్నారు, ఇంటి పెద్దను కోల్పోయిన బాధలో కూడా వారు నేత్రదానం చేయడం అభినందనీయం వారి కుటుంబ సభ్యులు నేత్రదాత భార్య లక్ష్మీబాయి , కొడుకు శ్రీనివాస్- కోడలు లావణ్య బీఅల్లుళ్ళు జిల్లల తిరుపతి గౌడ్ కొప్పల రవీందర్ గౌడ్ కూతుర్లు భూలక్ష్మి సుజాత ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్ , ఫ్రెండ్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారు మారెల్లి రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రాజమహేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## డ్యూటీ సమయాల మార్పును వ్యతిరేకిస్తున్న సిహెచ్‌పి కార్మికులు



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 16, నినాదం న్యూస్:** ఈరోజు ఉదయం ఆర్జి టు ఏరియాలోని సి హెచ్ పి నందు కార్మికులందరూ ఏకతాటిపై ఉండి యాజమాన్యం డ్యూటీ సమయాలు మార్పునకు ప్రయత్నిస్తున్న విషయముకై కార్మికులందరూ వ్యతిరేకిస్తున్నట్టుగా సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారి ద్వారా జనరల్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ప్రస్తుతం ఉన్న సమయాలలో ఎటువంటి ఇబ్బంది లేదని కేవలం టీ బ్రేక్ సమయాన్ని ఎత్తివేయడం కొరకు ఇటువంటి అనాలోచిత నిర్ణయాలను తీసుకోవడం వలన కార్మికులు అనారోగ్య పాలయ్యే అవకాశం ఎక్కువగా ఉందని కార్మికులలో బిపి, షుగర్ మాత్రలు వాడేవారు ఎక్కువ ఉన్నందున సమయాల మార్పు వల్ల కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారు అని తెలియజేస్తూ యాజమాన్యం ఇట్టి ప్రయత్నాలను విరమించుకోవాలని కార్మికులందరూ ఇట్టి డ్యూటీ సమయాల మార్పును వ్యతిరేకిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాల ఎంపికలో పారదర్శకతను పాటించాలి

### -మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య



**ధర్మారం జనవరి 16 (నినాదం న్యూస్):** ఈరోజు ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మ్యాడారం మరియు ధర్మారం గ్రామపంచాయతీల యందు జిల్లా పంచాయతీ అధికారి ( మండల ప్రత్యేక అధికారి) వీర బుచ్చయ్య సందర్శించి రేషన్ కార్డులు లేని వారి సర్వే మరియు ఇందిరమ్మ ఇండ్లు సర్వే లో పాల్గొని తగు సూచనలు జారీ చేయడం జరిగినది. తదుపరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 29 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామపంచాయతీలో ప్రస్తుతం నిర్వహించే 4 రకాల పథకాల సర్వే విషయమై సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐనాల ప్రవీణ్ కుమార్ , మండల పంచాయతీ అధికారి కె. రమేష్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్ని సర్వేలు పగడ్బందీగా నిర్వహించాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, జనవరి16 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉన్నందున గురువారం పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలో సర్వే కార్యక్రమన్ని మున్సిపల్ కమి షనర్ ఆకుల వెంకటేష్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలన్నీ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.అందులో భాగం గా ప్రతి వార్డుకి ఒక్క వార్డు ఆఫీసర్ని నియమించడం జరిగిం దనీ వార్డు ఆఫీసర్ కి ప్రభుత్వం నుండి వచ్చిన డేటా ప్రకారం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పూర్తి సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని తెలిపారు.సర్వే అనంతరం రాబోయే 21, 22, 23 తేదీలలో వార్డుల వారీగా అన్ని వార్డుల్లో వార్డు ఆఫీసర్, వార్డు కౌన్సిలర్, వార్డు ప్రజల సమక్షంలో వార్డు సభ నిర్వహిం చుకుని సభలో ఆమోదం తెలుపుకొనిపై ఆఫీసర్‌కి నివేదించడం జరుగుతుందని తెలి పారు. అనంతరం జనవరి 26వ తేదీన లబ్ధిదారులకు అందజే యడం జరుగుతుందని దయచేసి మీవ ద్దకు వచ్చే వార్డ్ ఆఫీ సర్లకు సహకరించగలరని కోరారు.ఈ కార్య క్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ షాహిద సబీర్ ఖాన్ గారు,వార్డ్ ఆఫీసర్ అశ్విత మరియు మున్సిపల్ సిబ్బంది సతీష్, దిలీప్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు..



**మంథని జనవరి 16(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన పాశం రాజమ్మ గుండె వైద్య చికిత్సకు సంబంధించి 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. పాశం రాజమ్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- గ్రామ వార్డు సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక
- ఏ పథకానికి ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు
- 4 నూతన పథకాల అమలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,జనవరి16(నినాదం):** గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త కార్యక్రమాల అమలులో దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, ప్రభుత్వ పథకం ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని, అటువంటి దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ,వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి,ప్రజలందరి ఆమోదం తో సదరు జాబితాను ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పని సరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,దళారులను నమ్మే మోసపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీలలో పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలి

**అర్హుల ఎంపికకు సర్వే పనులు రేపటి వరకు పూర్తి చేయాలి - శ్రీరాంపూర్, ముత్తారం మండలాలలో విస్తృత పర్యటన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి రూరల్ జనవరి16(నినాదం):** ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితాను శనివారం నుంచి గ్రామపం చాయతీలు, అన్ని మున్సిపాలిటీలలో ప్రదర్శిం చాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం మండలాలలో విస్తృ తంగా పర్యటించారు. ఆయా మండలంలో జరుగు తున్న రేషన్ కార్డ్, రైతు భరోసా సర్వేలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో రేపటి వరకు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు.ఎల్లుండి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని, కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు రైస్ మిల్ పెట్రో ల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్. ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరు గుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగిం చాలని అన్నారు. రేషన్ కార్డు లకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలిం చి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీరాంపూర్‌లోని యు.పి. హెచ్.సి. ఆకస్మికంగా తనిఖీ చేసి డెలివరీలు పెంచాలని, ఎన్సిడి, ఆభ కార్డులు ఈనెల 31లోపు పూర్తి చేయాలని, వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు. అనంతరం రామగిరి మండ లంలోని బేగంపేటలోని పి. హెచ్.సి.కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్యులు సమ యపాలన పాటించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల ఇంచార్జీ డి.సి.ఓ.శ్రీ మాల, శ్రీరాం పూర్ తహసీల్దార్ వకిల్, ముత్తారం తహసిల్దార్ సుమన్, శ్రీరాంపూర్ ఎంపీడీవో చారీ, వ్యవసాయ అధికా రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దిన పత్రికలు ప్రజాస్వామ్యానికి

# మూల స్తంభం

**నినాదం దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన, వెంచర్స్ నిర్వాహకులు**



**ఖమ్మం, జనవరి 16(నినాదంన్యూస్):** పత్రికలు ప్రజాస్వామ్యంలో మూల స్తంభంగా కీలక పాత్రవహిస్తాయని అందుకే వాటినిఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణిస్తారని శ్రీ బాలాజీ వెంచర్స్ నిర్వాహకులలైన. వత్స వాయి రవి(బాలాజీ), శ్రీనిధి వెంచర్స్ నిరాకులైన ఉన్నం జగన్‌లు అన్నారు. గురువారం ఆయా వెంచర్స్ కార్యాలయం కేంద్రంలో “నినాదం’న్యూస్” దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో దినపత్రికలు మూల స్తంభాలుగా కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకుప్రజలకు తెలియజేస్తాయని, అదే విధంగా వాటిపైన ప్రజలకు సమాచారాన్ని తెలియజేసేయజేసీ, ప్రజాసమస్యలను ప్రభుత్వానికి చేరవేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాయన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకువారధిగా పత్రికలు వివరిస్తా యని ప్రభుత్వం పారదర్శకత జవాబుదారి తనం సమర్ధవంత మైనపాలను అందించడానికి అందించ డానికి తోడ్పడతాయని అన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 16, (నినాదం న్యూస్):** రేషన్ కార్డుల కోసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని నస్పూర్ మున్సి పల్ కమిషనర్ సతీష్ పేర్కొన్నారు. గురువారం మున్సి పల్ కార్యా లయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రేషన్ కార్డుల కోసం నస్పూర్ మున్సిపాలిటీ లో 1305 దరఖాస్తులు వచ్చాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని పేర్కొ న్నారు. అర్హత కలిగిన వారి జాబితా తయారు చేయాలని సూచించారు.

## ‘బ్రహ్మా ఆనందం’ టీజర్ రిలీజ్



టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మ ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తు న్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

## మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మ ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంత కుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

# కాపాడిన వారికి రుణపడి ఉంటాను



మంటలకు తోడు విపరీతమైన గాలుల వల్ల మరింతగా నష్టం జరుగుతుంది. ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి సమస్య వచ్చినా వెంటనే స్పందించి తమకు సాధ్యం అయినంత వరకు సాయం చేయ డం లేదా అండగా నిలిచే దేశం అమెరికా. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా పేరున్న అమెరికా ఇప్పుడు అత్యంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. లాస్ ఏంజె లెస్ మొత్తం కార్చిచ్చుకు బూడిద అవుతుంది. లక్షల ఇల్లు ఇప్పటికే కాలి బూడిద అయ్యాయి. హాలీవుడ్ ప్రముఖుల ఇల్లు కనీసం ఆనవాళ్లు లేకుండా పోయాయి. గత వారం పది రోజు లుగా మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. మంటలకు తోడు విపరీతమైన గాలుల వల్ల మరిం తగా నష్టం జరుగుతుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డ్ వేడుకలు లాస్ ఏంజె లెస్‌లో జరుగుతాయి. ఈసారి కార్చిచ్చు వల్ల ఆస్కార్ అవార్డు వేడుక రద్దు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్షల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ప్రపంచంలోనే అతి పెద్ద విపత్తుగా ఈ కార్చిచ్చు నష్టంను లెక్కలు వేస్తున్నారు. హాలీవుడ్‌కి చెందిన ఎంతో మంది నటీనటులు, సాంకేతిక నిపుణులు, అంతర్జాతీయ స్థాయి కళాకారులకు చెందిన వందలాది ఇల్లులు కార్చిచ్చులో కాలి బూడిద అయ్యాయి. ఇండి యన్ నటి ప్రియాంక చోప్రా సైతం కార్చిచ్చు వల్ల చాలా నష్టపోయింది. సోషల్ మీడియా ద్వారా ఆమె స్పందించింది. తమ కుటుంబం ఎంత బాధ పడుతుందో మాటల్లో చెప్పలేను. ఈ కార్చిచ్చు నుంచి మేము బయట పడటంకు సహాయం చేసిన వారికి రుణపడి ఉంటాను. ఈ విపత్కర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న ఫైటింగ్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అవుతుంది. ఫైర్ ఫైటర్స్, వాలంటీర్లు, ప్రభుత్వ యంత్రాంగం తమ ప్రాణాలను సైతం లక్ష్యపెట్టకుండా మంటలను ఆర్పేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తు న్నారు. ఈ సమయంలో మీరు చేస్తున్న యుద్ధం గొప్పది. రాశీఖన్నా సంక్రాంతి ట్రీట్ బాలీవుడ్ హీరోయిన్‌గా కెరీర్‌ను ప్రారంభించిన ప్రియాంక చోప్రా హాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లతో మెప్పించింది. అక్కడ ఓ రేంజ్‌లో సక్సెస్ దక్కడంతో గ్లోబల్ స్టార్‌గా గుర్తింపు సొంతం చేసుకుంది.

## మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనాకపూర్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాల య్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. ‘నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబం లోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు’ అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

**సినిమా నినాదం**

## ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్



అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ది రాజా సాబ్’ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతా కంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ‘ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు’ అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి

### ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలి సిందే. గురు వారం తెల్లవారు జామున ముంబై లోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741